శ్రీరస్తు.

Tel. 163

శ్రీరఘునందనపరబ్రహ్మణేనమః.

కౌండిన్యగోత్రజుండగు

మల్లయామాత్యకవివరునిచే

రచియింపబడిన

శ్రీరామస్తవరాజము.

Cl. 46153
1993

ఇది,

మోక్షాసక్తులగువారికి

మిగులనుపయోగమగునటుల

సి. అరుణాచలశెట్టివారిచే

బరిష్కరింపబడినది.

PRINTED AT THE TOWNHALL PRESS.

MADRAS.

1892.

శ్రీరస్తు.

శ్రీరామ స్తవరాజము - ప్రథమాశ్వాసము.

శా॥ శ్రీకల్యాణసదాశివేశ్వరకపర్ది బ్రహ్మనిష్ఠస్వరూ
పా కాశీక్షితిమీరునట్టి పరమాత్మైక్యానుసంధానుభో
గానందస్వస్థయోగివర్యగురువాక్యావాప్తబోధోజ్జ్వ
ల! శ్రీకాంతాప్రియుఁడై వనిన్మదిలో సేవింతు నశ్రాంతముఁ
తమున్॥ శా॥ శ్రీరామా రఘునందనా రఘుపతీ సీతామనో
నాయకా! కారుణ్యాభయదా సహస్రపరదా కాకుత్స్థ
వంశోద్భవా! దారిద్ర్యాంధతమిస్రతాపహరణా తత్వా
బ్ధి వందోదయా! రారా నా మదిలో వసించి కృపతో రక్షిం
చరా మ్రొక్కెదన్॥ ఉ॥ పెద్దల సేవఁజేసి వను బెంపకుఁగా
క వృథాభిమానులై! గద్దియనుద్దులందగిలి కానక మూఢు
లు కొందరున్నిలన్! ప్రొద్దులు పుత్తురట్లు చెడిపోవక స్వామిని
భక్తిఁ గొల్చినన్! దద్దయుఁ మోక్షమబ్బు గద దాశరథీ జన
కాత్మజాధిపా॥ చ॥ కరములు మోడ్చెదన్ హరికిఁ గాళికి
మ్రొక్కెదఁ గూర్మితో నుతన్ । గుహునకు వందనం బొ
డుర్గకుఁ జేసెద కావ్యలన్నిరం! తరముఁ దలంచెదన్నిల

వదామర సాక్షినుతించెదన్మదిన్ । సరసకవిత్వబోధలు వెం
సంగలిగించుటకున్మనంబునన్ ॥ గీ॥ మూండుమూర్తులను
జేను గ్గురెల్లాంద్రదతా। బ్రస్తుతింతుం బరమభాగవతుల । ను
తుల చేసి పెక్కు-గతుల వాల్మీకాది । కవులందలంచి తెనుగు
కవులం బలంతు ॥ వ ॥ అని యిష్టదేవతాప్రార్థనంబు
నుబరమభాగవతకీర్తనంబును వాల్మీకాదిసత్కవిస్తోత్రం
బునుం జేసి సర్వజనంబులకుం బ్రియంబు సత్కవిమార్గమునం బై
న ధైర్యకొండతమ్మయాచార్యుంబుఱాజ్ఞంచి శ్రీరామస్తవ
రాజంబను మంత్రరాజంబుఁ దెనుగు సేయుంబూని యే
నువాల్మీకంబున సకలవేదాంతసిద్ధాంతసారసంగ్రహంబై
నతత్త్వార్థంబులు తత్త్వచంద్రోదయంబను ద్విపదకావ్యం
బురచియించి యాతత్త్వచంద్రోదయంబునకు జానకీనాథు
నాథుంగాని యోగించి సంతసిల్లి తనిప్పుడీమంత్రరాజంబై
న శ్రీరామస్తవరాజంబను ప్రబంధనాయకరత్నంబున
ను సర్వలోకనాథుండైన శ్రీరుక్మిణీనాథునాథుంగా నియో
గించి సద్గుణధ్యానంబును బరబ్రహ్మరూపానుసంధానం
బు జేసి కృతకృత్యుండనగు మద్వంశక్రమం బెట్టిదనిన ॥ సీ॥ శ్రీ
కరంబైన పట్టికృష్ణానదికి దక్షిణాదియా, నాంధ్రరాజ్యంబు

నందు । నొప్పైనకొప్పరావురురాజధానికి భోజుఁడా
ముమ్మడిరాజమంత్రి।సుభగుఁడాపస్తంబసూత్రియజుర్వే
దిశాండిల్యగోత్రుఁడాచతురునకును। దనయుండుపెద్దనా
తనిసతిజువ్వాంబవారికిగంగన్నవరసుతుండు। వానికిల్లా
లుసర్వాంబవారలకును। ఘనుడుకృష్ణయప్రభుఁడనఁగలి
గియతఁడు। పేర్మిఁదుళ్లూరివారాడబిడ్డయైన। రఘుపత
మ్మనుబెండ్లియైరమణమించె॥ క ॥ ఏమగువలుసరిసాటి
యె। భూమిపతివ్రతలలోనబుధసభలందున్। వేమారుఁ
గీర్తికెక్కిన।యాముమ్మడిరాజకృష్ణయరఘుపతమకున్॥
క॥ఆమిథునమునకుముగ్వుర। మేముదయించితిమియందు
మేటగువాఁడన్।రామునిభక్తుఁడుల్లన। నామాఖ్యాతుం
డసజ్జనప్రియరతుఁడన్॥క॥ గురుబోధామృతతుల్యుఁ
గురుతరతత్త్వోపదేశ కోవిదగురుడన్ । గురుసేవావ్ర
తచర్యుఁడ । గురుతరవేదాంతరంగగురుకవివరుడన్॥
క॥ కొలిచినదిరామచంద్రునిఁ । దలచినదిపరస్వరూప
ధ్యానము సేయవ్వలచినదిముక్తిలలను । నిలిచినదిపురా
కృతంబునిజమనితెల్పన్॥ క ॥ పలికినదివేదతుల్యము।
చిలుకననదికృపారసంబుశ్రితజనులందున్।గులికినదియో

గచర్యలు।నలికినయదియాయువిద్యయహేతులు బెదరన్
శా॥శ్రీశైలేశువరప్రసాదమునతత్సిద్ధాంతనామంబులన్
ఆసీతేశుని వాక్యమానభయమున్నధ్యాత్మతత్వంబును।
ద్దేశంబొప్పఁగనారదుండుదయసందేహంబులన్బాపుచే
యీశాయాగదనీవనేనిజము యోగీశాబ్ధించన్ధోర్దయా॥
అట్లుగావున॥ క॥ ఆరోగ్యభాగ్యమొసఁగఁగ।నారాయ
ణునింబబంధనాయకమణిగా।శ్రీరామ స్తవరాజము।ధా
రుణివెలయఁగఁజెప్పెదనునేఁబ్రీతిన్॥వ॥అదిసూత ప్రణీ
తంబునువ్యాసధర్మజసంవాదంబునునారద ప్రోక్తంబున
గుటంజేసియదియునొకయీశ్వరారాధనవిశేషంబగుట
నేఁజేసెద॥ —*(షష్ఠ్యంతములు.)*—

క॥సర్వశరీరవిహారికి।సర్వాలంకారభోగసౌభాగ్య
నికిన్।సర్వగుణాతీతునకును।నిర్వాణికిహరికిరుక్మిణీనాథు
నకున్॥క॥వర్ణావర్ణవికల్పిత।దుర్జనసంసారదోషదూషిత
వాంఛా।నిర్జితయోగీంద్రవివే।కార్జితవస్తువునకుఁబరున
కానందునకున్ ॥ క ॥ నిత్యనిరంజననిరుపమ।సత్యాత్మా
మోదవిభవసామ్రాజ్యునకున్।అత్యంతభక్తహృదయ।
ప్రత్యక్షునకునుమహానుభావాఢ్యునకున్॥క॥ గోపాలవే

షధారికి గోపీజనపూర్వభాగ్యఫలాపాశ్రయునకున్ గో
పస్త్రీవేష్టితునకు। గోపక్రీడావినోదగోపాలునకున్॥ క॥
శక్తిరజితప్రపంచముయుక్తిన్ మిథ్యాభిమానయోజన
పరుఁడౌ। భక్తపరాధీనునకును। భక్తవశునసర్వశక్తి
మూర్ధన్యునకున్॥ క॥ బిందుకళాతీతునకును। యిందుకళా
ధరనుతునకు పేంద్రాఖ్యునకు। స్పందితసుత్రామునకును।
యిందీవరనేత్రునకుమునీశ్వరపతికిన్॥ క॥ నీకుం బ్రబంధర
త్నముఁ। గై కానుక సేసినీదు కారుణ్యమునన్। లోకంబుల
న్నవెన్నెడఁ। జేకొనురా కేంగువరద శ్రీకృష్ణహరీ॥ వ॥ దివ్య
మంగళపరంపరాభివృద్ధిగా నావిన్నపంబు సేకొంబూని
న శ్రీరామ స్తవ రాజంబను మహాప్రబంధంబునకు కథా
ప్రారంభంబెట్టిదనిన నైమిశారణ్యవాసులకాదులైన శౌనక
మహామునీశ్వరులొకానొకనాడు రేపకడలేచి సంధ్యా
ధ్యనుష్ఠానకృత్యంబులుదీర్చి సూతునిచేత సర్వపురాణేతి
హాసంబులువిను శ్రీరామ స్తవరాజ శ్రవణోత్సుకులై॥
క॥ శ్రీరామ స్తవరాజము। పారాయణ మెవడు సేయు ప్ర
తిదినము శ్రీ। కారణగురుచేవాడే। నారాయణపదము
నొందును వమ్మడు ధాత్రిన్॥ క॥ శ్రీరామ స్తవరాజక। థారం

భంబిట్లుశౌనకాదులుసూతుం।జేరినుతించిమహాత్మా।తా
రకనామంబుమాకుదయసేయగదే॥వ॥ అనినమ్మునులకు
వ్యాసశిష్యుండగు సూతుండిట్లనియె॥ ....*

—*(కథాప్రారంభము.)*—

సీ॥ సర్వవేదార్థవిజ్ఞానసత్యవతీసుతుండునౌవ్యాసు
నిబాండవాగ్ర।జుండుపూజలుచేసిసుముఖుడౌభగవంతు
డవుమహాయోగీశుడవుశాస్త్ర। గురుడవుతత్వంబుబ
రజనంబునుముక్తిసాధనధాన్యంబుజాడలెవ్వి। యెట్టివి
యెఱిగింపుడీరనరాజతోవినుమహాభాగయేగనినతెవ్వి।
య్యెట్టిపరమగుణాతీతమెన్నసెద్ది।జ్యోతియమలంబుశివమౌ
దేఖ్యాతిగాగ।బరమనిత్యంబుకైవల్యపదముత్రోవ।యిది
య్యె।శ్రీరామయనుజపంబింతమహిమ॥ క॥ శ్రీరామజపా
తిరేఖషణ।దారకమనుబ్రహ్మసంజ్ఞదానిపఠించే । వారే
దోషమునొందరుయీరీతినివేదవేత్తనెఱుగుదు రెఱుక॥
గీ॥ప్రాజ్ఞులెవ్వారుశ్రీరామరామరామ। యనుచుసతతం
బుబఠియింతురట్టివారుభుక్తిముక్తుల రెంటిని బొందువా
ర।లిందుకైనసంశయంపంగనేలనసఘ॥ మ॥ మహిమన్నీ
స్తవరాజమున్బలికెనాత్మజ్ఞానియానారదుం । డుహాం

ధ్యానపురస్సరంబుగనుటనొక్కరూరనే జెప్పెదన్। బహు
సంపత్కరముందరిద్రహతమున్న హైహ్యైక్యసాధ్యంబును
స్సహజంబొపినుమన్యదుఃఖముల సంచారంబుల న్బాపు
చున్॥ సీ॥ శ్రీరామకృష్ణుల సేవించితద్ధ్యానభావంబు లెఱి
గింతుసావధాన।ముగవినుసాకేతనగరంబులోపలరత్న
మంటపమతిరమ్యముగను। దానిమధ్యంబునదలపోయసు
రభూజమమ్మూలరత్నసింహాసనంబు। దన్మధ్యముననష్ట
దళపద్మముందునుమాణిక్యములచేతమలసిదాని। నట్టన
డుమనురాముడున్నట్టుదలపు।కోటిసూర్యప్రకాశమైకొ
మరుమిగుల।నింద్రనీలసమప్రభలీనువాని । దండ్రితోడమీ
దగూర్చుండుదారివాని॥సీ॥ అత్యంతకోమలంబైనయంగ
మువానివిపులవిశాలనేత్రములవాని। భానుకోటిప్రభా
భాసితుండగువానిరంజిల్లుపీతాంబరంబువాని। మాణిక్య
కుండలమంజీరములవాని గంకణకటిసూత్రగణనవాని।
హారకిరీటకేయూరముల్గలవానిగరమొప్పుద్విభుజముల్గ
లుగువాని।చిన్నవానిసలేనవ్వులున్నవాని। జదువుచుండె
డియోగశాస్త్రములవాని। రాముడనుపేరుగలిగినరాచ
వాని । నట్లుదలపుముయోగీశుడైనవాని॥ గీ॥ కిన్నరా

మరగంధర్వకింపురుషులు । నారదాదిమునీంద్రులుఁ జేరికొ
లువ। భరతలక్ష్మణశత్రుఘ్నపరివృతుండు । నౌమహాత్ము
నిసతతంబునాత్మ దలఁపు॥గీ॥ వరవసిష్ఠ గాధేయాదిపరమ
ఋషులు। జ్ఞానులైనట్టిసనకాదిమౌనివరులు। సేవలొనరిం
పరఘుకులశ్రేష్ఠుడైన । రామచంద్రునిదలఁపుము రాజవ
ర్యా॥క॥చక్కదనంబానందము । నిక్కవమైవిల్లుబట్టినౌర
జాణతనం । పెక్కుపరంజ్యోతినిశుభ । మొక్కవయా
గౌసలేయునిటులదలఁపుమా॥క॥ ఆనారదమునివర్యుఁడు।
నానాలోకోపకారనటనలకొరకై। మానసమేపొంగగవి
ను। ధ్యానించెను రామచంద్రునద్భుతపరుఁడై॥గీ॥ పరము
నేకంబునిత్యంబు నెఱశసుఖము। నైనదెట్టిదియాలోకమం
దునట్టి।నిండిపండినరూపంబు నేదలంతు। ననుచుఁజింతింపు
చుండెనావ్యాసమౌని॥క॥విజ్ఞానహేతుభూమిని। ప్రజ్ఞా
నునివిమలనేత్రుభద్రచరిత్రున్। సుజ్ఞానదివ్యరూపునితజ్జ్ఞ
ని శ్రీరామచంద్రుదలఁపుదునాత్మన్॥ క॥ కుదురుగుఱిలేస
వానిని। చదువులగుసగుసలవానిసడిసన్నయునై। కుడువల
కొందవనివానిని। మొదలొగనైరాచవానినేలినవానిన్॥ వ॥
అనుచుఁజింతింపుచువ్యాసుండు నారదవాక్యంబు గానిల్లు

నిమె॥ సీ॥ నారాయణునిజగన్నాథుగపిశ్వరు రాజేంద్రువి
శ్వేశు రామభద్రు। జానకీవల్లభుసౌమిత్రిపూర్వజు శంకరు
నాదిత్యుజామదగ్న్య। శాంతునిసత్యు సౌజన్యునిగురు
మూర్తిగరుడవాహనువిష్ణుగమలనాభు। దాపసకామదు
దశరథపరపుత్రుఁ గారుణ్యునానందుఁ గౌసలేయుఁ। జిన్మ
యానందవిగ్రహు శేషమూర్తి। మత్స్యకూర్మవరాహాది
మత్స్యరూపు। వాసుదేవునిసివ్యయువరదుహరిని। నా
త్మలో పలజింతింతునను దినంబు॥ సీ॥ కన్నవాడా రారత
నుగొన్నవాడ రాచిన్నారిపొన్నారిచిట్టి రార। నాకూర్మి
పట్టి రానాకుమారక రార యన్న రార ముద్దుచిన్నా రార।
అయ్య రారా నల్లనయ్య రారా యిపుడు నాపుణ్యపరిపా
కపటన రార। నాచక్కనయ్య రా నాతోడునీడర యుప్పచ్చి
కొండ రామయ్య రార। అప్పయిందులవత్తు రేయనుచుని
లుచు। తల్లికుల్లాసముగనల్లిబిల్లిగొనుచు। కాళ్ళనందెలుఘ
లుఘల్లుఘల్లుమనగ। ముత్తుపుజూపెడు కౌసల్యముద్దుపల
తు॥ క॥ తలపులకునిన్నుగంటిని। మెడబాయగజాల రా
రనేమింటికొఱకైపోడకట్టవింతదడవని। నాకి వెడఁగౌస
ల్యానోచునోముపలంతుఁ॥ మ॥ అనుచుఁ రామునిజానకీస

హితుఁగానానందపట్టాభిషే । చనుగానిత్యుఁ గామ
హా మహామునిఁ సత్యవ్రతస్వాంతుగా । ఘనవేదాంతవివే
కిఁగా విజయుఁగా కౌసల్యగారాబువ । ట్టినిగా సౌమ్యక
టాక్షవీక్షణునిగా డెందంబునన్నిల్పుచుఁ ॥గీ॥ భరతలక్ష్మ
ణశత్రుఘ్న పవనపుత్ర । భానుజవిభీషణాశ్రితభటులు గొ
లువ । సర్వయోగీంద్రపాదసంశ్రయుఁడు సగుణు । జానకీ
యుక్తుఁడగు రామచంద్రుఁదలఁచి ॥ మఱియును ॥ సీ ॥ అనిరుద్ధగ
తిఁగూర్చి యనిరుద్ధమతి జేరి యనిరుద్ధమార్గులై యలరువా
రు । బిందుకళాంత్యనాదేందుకళాంతసంవిద్రూపమునవి
ట్టిపీగువారు । నిర్బంధనిర్బోధనిర్భిన్నభిన్నతత్త్వోపదేశికు
జూపనోపువారు నలఘుపదస్ఫూర్తి నలఘుపదస్ఫూర్తినల
ఘులఘుతత్త్వులై యలరువారు । సుభయకన్యాసమేతులై వుం
డువారు । నవధిగలుగంగ లేకుండ నవధివారు । గ్రాహ్యస
ట్టాభిరాములై రాముఁ గొలువ । వెలుగువెలుఁగంగ వెలుఁ
గులోఁ బెఱుఁగువారు ॥ సీ ॥ స్థానత్రయంబుల సంగత్రయంబు
లు బంధత్రయంబులు బారద్రోలి । జీవత్రయంబులు చిత్త్రత్ర
యంబులు బింబత్రయంబుల డిందుపరచి । దైవత్రయంబులు
తాపత్రయంబులు నీషణత్రయము లదోషముడిపి । కర్మ

త్రయంబులకారణత్రయమూలవాసనా త్రయములవడిని
ద్రోచి। యున్నపరమాత్మగనువారలుర్విలోనబాహ్యాసం
సారమెల్లనుబయలుజేసి। ముక్తికాంతనుమదిలోనముద్దు
గొనుచురనుచుశిష్యులబోధించినట్టివారు॥క॥ మాయయను
జోడుదొడుగక। గాయంబనురథమునెక్కి-కర్మపువింట।
న్నేయగనాశాబాణో। పాయంబునజిత్తరాజుపడుమ
దిచేతన్॥క॥ హింసించేజీవదాసుల। సంసారోత్తీర్ణశా
స్త్రసద్ధర్మగుడై। హంసాసోహంబుడైమే। మాంసోత్తర
కాండవశతమానవరాజున్॥వ॥ అనుచుమనోవృత్తులందె
లుపువారును, మోక్షంబుసద్గురుకటాక్షవీక్షణాలేశంబు
ననుభవంబగు గానిదుష్కరాభ్యాసయోగంబులలేదను
వారును, మనోవృత్తివాయునిరోధంబైనయోగాభ్యాసబ
లంబులేకజయించరాదనువారును జీవపరైక్యస్వభావం
బుశ్వపవనసంకల్పంబుప్రయాసంబుగానిల్చుగాన ప్రయా
సంబురోగాస్పదంబనువారును, రోగంబులకుండదప్పినవా
యునిరోధయోగఫలంబధికా యుర్మహత్వంబనువారు
ను, యూహాయామహాత్వ మహిమంబులు సిద్ధక్రియా
మూలికామణిమంత్రతపస్సిద్ధులంగలదనువారును, శివా

గమప్రోక్తంబైనమంత్రలయహఠరాజయోగంబులలో
మంత్రరాజయోగంబు శివపంచాక్షరీయుక్తంబై కల్పితా
కల్పితమాలికాజపంబునలయంబైనయజపామార్గంబు
నప్రవేశించిబంధత్రయరేచకపూరకకుంభకంబులంగుం
భించికర్మాష్టాంగహఠయోగప్రయాసంబుననష్టైశ్వర్య
యుక్తుండగుననీశ్వరానుగ్రహశక్తినిపాతసమయంబు
నసదాచార్యానుగ్రహంబు నసాంఖ్యతారకంబులమీఱి
కేవలకుంభకంబైనవిరాజయోగంబున జాగ్రత్స్వప్నసు
షుప్తులనతిక్రమించినిష్ప్రపంచంబైనవెన్నెలబయలుననుస
రించిదుర్భరానందసముద్రంబునమునింగితెలువుమఱువు
తలంపుస్వరూపానుసంధానధ్యానజపంబులులేక యమ
నస్కంబైనతుర్యంబున నెఱుక నెడక తాఁదానగనుజతుర్వి
ధయోగరహస్యంబులందెలుపువారును వేదాంతశాస్త్ర
ములనిరామయనిరాభాసనిర్వికల్పనిష్ప్రపంచంబైనస
నాతన బ్రహ్మాచిదంశంబునరజ్జుశుక్తిస్థాణువులులేనియ
హిరజితచోరాద్యారోపణ లెట్లట్లతోఁచిన మాయాప్ర
పంచంబుదబ్బరగుటంజేసిసంవిన్మాత్రుండై జీవుండుతన్ను
దా దెలిసినముక్తుండగుమాయానసవిభ్రంబునతన్నెఱుం

గమింజేసిబద్ధుండగునిబంధముక్తులునాత్మకులేపుసంకల్ప
స్వభావంబనువారును యాత్మసాక్షాత్కారపరుండైనకా
రణగురుండుశక్తినిపాతసమయంబుసదోచునను వారును
కర్మముక్తులు మహాసంకల్పభోగంబులగలదనువారును,
సత్ప్రవృత్తిని గాని యీశ్వరానుగ్రహజ్ఞానంబులు లేవను వారు
నుజుజీయుదక్షిణవారును బరివేష్టించికొలువసింహాసనం
బునసీతాసమేతుండై యొప్పు శ్రీరామచంద్రుండదలంతునని
మరియు నారదుడిట్లనియె॥ గీ॥ గోకులావాసుగోవిందుగో
పివాధు। వేణునాదానుభవమున వెలయువాని। స్త్రీలతో
గూడిక్రీడలజెలగువాని। రామకృష్ణాఖ్యునామదిఁ బేమదల
తు॥ క॥ చక్కనిబాలుండనుచును। చెక్కిలిముద్దాడుస్త్రీలచే
సన్నలచ। న్మక్కులిగిలిచింతలచెజొక్కింపుచు గేలిసేయుస్మ
భవుపలంతుక్ శుద్ధబుద్ధసిద్ధిసూత్మస్వరూపుని। సర్వభూ
తకర్తసర్వమయుని। సర్వకారణాత్మసత్యసంకల్పుని। ప్ర
ణవపదుని రామభద్రుదలతు॥ గీ॥ రూపురేఖలేనిరూక్ష్మమై
యొక్కటై। వేళపాళలేక వెలుగుచున్న। రామచంద్రుబ్రకృతి
రహితుమహాత్ముని। మదినిదినము నేనమస్కరింతు॥ గీ॥ చింత
సోకపోక జేటునుపోరకనీక। లెక్కలేక యొకటితక్కుగాకనక

లిమిగానరాక తెలివియొవడిశీక । ఱనసాక సేర్చువానిదల
తు॥గీ॥అనుచు నారదుడునాదిత్యవర్ణు గ ఘానుఓంబమఖ్య
వరుణిగాను। సర్వసాక్షిగాను జానకీవల్లభు। సన్నుతించిమ
దినిసంతసిల్లె।మ॥ అనునావ్యాసునితోడధర్మజుడుబోధా
నందమగ్నాత్ముడై । తనివోదింక మునీంద్రచంద్రపరమార్థ
జ్ఞానసంచారముల్ । ఘనకర్మంబులత్రోవభక్తిగతిపాక
ల్యంబులౌనట్లుగా । వినుపింపుండనమానిపత్తైమణిసుశ్వ
ర్యాలసోనూరగ॥ సీ॥ భూనాథసిప్రశ్నసపురుషార్థ
హేతువులొక్కొపకారంబునౌగనంగ। పురుషార్థవిగతు
లైపోయిసంసారాభివృద్ధియే పురుషార్థసిద్ధియనుచు। బెం
డ్లాముబిడ్డలుపెనిమిటియును కొంచుకంటుకాపురమిదియ
న్న దేల। పోయియెన్నడు లేకనన్నిస్సికే కారికడగండ్లగున్న
లైయుడుమపడుచునొకరినాడైననొక యింతయుబ్బలే
క। పడుచులేచుచునుస్తుటకెడములేదు। యెప్పుడైననులెమ
గటికొప్పరయ్యా। యేమిచెప్పుదునీవెఱ్ఱికాముకులను॥క॥ఇ
టువంటిమానసభ్రమ। నెటువలెగడుపంగవచ్చునీశుడు
సహాగా। సుబుమాయసటపలచూ। చుటనీజమాగాదెమ
ఱియుబోధ్యముగలదే॥ఉ॥ నేననునాదియానెఱుగ నేనను

నోటిదినోటనుండగాఁ నేననహంకృతైయెఱుఁగనైతికనిక్కు
చునోటుజెందుచు। స్నేననెవ్వఁడోయగుచు నేనును నేను
నిజంబులైభ్రమ। జ్ఞానవశానజీవుఁడగుసంసృతిబొందు
నరాధినాయకా॥గీ॥నేనుగలిగిననీవునుగానబడదు। నేనునీ
వునుగలిగిననిగుడుజగము। నీవునేనునువొకటైనభావమె
పుడుగానబడునట్టికాలంబుదీనికవధి॥గీ। వీడువాడనినాత్మ
కెవ్వాఁడుగలఁడు। వాఁడువీడనమానసవైభవంబు। వాఁడువీ
డును నొక్కటౌనాఁడజూడ। నెవ్వరెకరుఁడగానయెఱుక
దక్ష॥గీ॥దృష్టిగనుపట్టునవియెల్లదృశ్యమండ్రు। దృశ్యములఁ
గాల్చుతెలివిదెలివియండ్రు। వెలిప్రపంచంబునీవునువిడిచి
పెట్టినిర్వికల్పసమాధిలోనిగుడవయ్య॥చ॥చదివెడిశాస్త్ర
వాసనలుసన్నుతిగోరెడిలోకవాసనల్। కదలుచుదీర్ఘయా
త్రలను కాలముపుచ్చెడిదేహవాసన। ల్మదమునివాసనాత్ర
యముమానినిజంబగుశుద్ధవాసనా। స్పదగురుబోధలందు
టలుపారముముట్టుటయెంచిచూడఁగన్॥ గీ॥ శాస్త్రలో
కదేహసామాన్యవాసనత్రోవసూడను క్షేత్రోవగాదు।
గాకమానైనేనికర్మంబుపాలగు। నరవరేణ్యకపరమగ్నదే
లు॥గీ। తనకుదానెకానితనకెదియునులేని। తలపుకలుగువా

దుతత్త్వవేత్త।తగిలెనేనిపోదుతలపునదత్త్వంబు। తగదుగురునిమీదితలపువీడ॥ గీ॥ తనువునీవుగావుతలఁపులునీవుగా। వింద్రియములుగావు యెఱుకగావు। తెలుపుమఱుపు లేని తెలివియేనీవయా। చింతచీరిముక్తికాంతగూడుగీనీవుగలుగుచోటనిబిడికృతానంద। సంభ్రమంబుపరమసంభ్రమంబు నీవు లేనిచోటునిబిడాంధకారాది । బంధకంబుకర్మబంధకంబు॥క॥లీలామానుషవిగ్రహ । నీలో నేనిన్నునీవునీ వేకనగా।నీలో నాశ్చర్యంబులునీలోన నెవుట్టుననణగునీశ్వైయుండుఁ॥క॥రావయ్యాధర్మజాతనయా। జీవుడననుభ్రాంతివిడిచిచిత్తములోన।న్నీ వేనీవనికనునీ। భావననీచాట దెలిసియబడునుమహాత్మా॥క॥జ్ఞానముసులభముకఠినము। లానీ కెండుగనుఁత్రోవలవియెట్లనినఁ। తానని యెఱిగెడి యెరుకే। తోననిసులభంబునేను తానకఠినమూ॥గీ॥సర్వకమోక్షపరతిగాకసంశయంబు। దీరడ మీదటనుగానిదివ్యమైన। సుఖముదోచదునాతోచుసుఖముదనకు । వేరుగాకుండ దెలిసెనాధీరుడగును॥గీ॥ అనఘఋబుం హితాపదేశదృష్టాంతమెల్ల। దెలియ జెప్పితినీవును దెలివినొందె।సకలసామ్రాజ్యసౌఖ్యములను మతినొందు। మెరుక వంతునకిట్లున్న నేమికొదువ

వ॥గీ॥ వెలిప్రపంచంబుమిథ్యని తెలిసితన్ను । నెరుగనేర్చిన
యోగీంద్రుడింటనున్న । యడవినుండినయా రెంటినడకస
మమె । కాకమఱియాత్మకీసటలాకరణంబె॥ క॥ ప్రారబ్ధము
నుభవించక । తీరదుయాగామియంట దెప్పుడువరుసన్ । దీ
రుమరిసంచితంబులు । దీరునునను గన్నవేళధీరాత్మునకున్॥
మఱియుగర్మంబెట్టిదనిన॥ సీ॥ కర్మముల్ చేసినకడ తేరగూ
డదు సేయకుండినగతుల్లాయకుండు । చేసినకర్మంబుశివ
నకర్పింపుచుఫలసంగరహితుడై పరగవలయు । చేసియు
కర్మంబుసేయకుండిన నేర్పుత్రిగుణభావంబని తెలియవల
యు । కర్మంబులెవ్వనిఘననిత్యనైమిత్తికాచారనియమంబు
లంద్రుబుధులు । ఫలములీడైనత్రిగుణస్వభావమనుచు । నైన
యధికారములకొద్దినాచరింప । వలయుగురువాక్యపద్ధతి
వమనగాను । యాత్మసాక్షాత్కరించుపర్యంతమధిప॥ గీ॥
సకలమాయాప్రపంచంబుసగుణమయ్యె । సగుణనిర్గుణ
రూపంబుసాక్షియయ్యె । సాక్షిరూపంబునిర్గుణసగుణ
రూపు । సచ్చిదానందమను రామచంద్రుడయ్యె॥ గీ॥ అట్టి
రామచంద్రుననిశంబుకీర్తన । ధ్యానములనునాత్మదలచిత
లచి । శాంతహృదయుడగుచుసత్సంగమునజేరి । భక్తిసే

యునతడుభాగవతుడు॥ గీ॥ కర్మభక్తుల చేతనుగ్రమము
తోడ జిత్తవిశ్రాంతినొందును శీఘ్రమునై। కావునను గర్మభ
క్తుబుజీవునికిని। సేయవలసిన కార్యంబు సిద్ధమయ్యె॥ సీ॥ తా
మ్రమృణ్మయశిలా దారురూపంబుల భావించుబూజించు
బామరుండు। పిన్న పెద్దలటంచు వేఱ్వేఱవరుససన్మానించు
హాషిఁగాంచుమధ్యముండు। తారతమ్యము లేక దైవమందఱి
యందునున్నవాడని చూచునుత్తముండు। నీయుత్తమశ్లోకు
డీశ్వరుదర్శించుకన్నవానినతండుగాంచుచుండు। నట్లుగా
ఫునసితోచునఖిలజగమునందునీశ్వరునీశ్వరునందుజగము
వేఱులేకయువెలుగొందువిధమునీవు। తెలిసికృతకృత్యుడ
గమ్ముధీరహృదయ॥ గీ॥ తామ్రమృద్దారుశిలలను దలపుతో
న।యీశ్వరుండనిపూజింపనేమిఫలము। తనమదినయున్న
నీశుండుతన్నుధాను। తెలియనేరనివానికిదెరువులవియ॥
సీ॥ ఆఘుడైహరినామకీర్తనబ్బెట్టుగానోరూరనెవ్వడు
నాడువుచుండు। నత్యంతవాంఛతోనఖిలేశుచారిత్రమిం
పార నెవ్వడాలించుచుండు। సర్వసంగత్యాగసమతనిర్వై
రుడైసంపూర్ణసేవడుభోగించుచుండు। దేశికశ్రీపాదతీర్థ
ప్రసాదములుస్వీకరించెవ్వడు చెలగుచుండు। వాడెధన్యుం

డుమాన్యుండువర్ణితుండు। వాఁడెభక్తుండుముక్తుండువై
భవుండు। వానివెనువెంటనీశుఁడేవేళనైన। దోఁడునీడయి
ముండరనాఁడునయ్యా॥ శా॥ సత్సంగంబునునాత్మచింతగు
రువిశ్వాసంబువైరాగ్యము। న్వాత్సల్యంబునుజిత్తశాంతి
యునుసర్వభ్రాంతిశూన్యత్వము। న్మాత్సర్యంబులు లేక
యుండుటవిసన్మార్గంబులౌయోగిక। త్యుత్సాహంబునద
న్నుజెందిహృదయంబుప్పొంగగాఁబాండవా॥వ॥ అనియనే
కవిధంబులగర్మభక్తివైరాగ్యంబులకుజిత్తవిశ్రాంతి కా
రణంబనిజీవునినిశ్చయంబునుస్వరూపసందర్శన సుఖహే
తుత్వంబునుందెలుపంగలవాఁడనని మఱియువ్యాసుం
డుధర్మజునకిట్లనియెననాది నిర్వికల్పుండైన యాత్ముని
యందుమిథ్యారూపప్రపంచంబునుందోఁచినతెఱంగెట్లని
నమాయాబ్రహ్మసాన్నిధ్యంబునశుద్ధస్ఫటికంబుమీఁద దా
సానికుసుమంబుఁజేర్చినదుమచ్ఛాయదోఁచినట్లు జీవుండుగ
నుపట్టు నాజీవుండు ముఖంబుననుండివిశ్వుండను పేరి
టవిషయంబులననుభవించుజాగ్రత్వంబునవైజననామధే
యంబునస్వప్నంబునగంఠప్రదేశంబునదజ్జాగ్రద్వాసనా
యుక్తుండైవతుప్రదేశంబునంబ్రవేశించి సుషుప్త్యవస్థం

జెందిప్రాజ్ఞుండనంగనహంకారంబనుతమంబునందులీనం
బై యుండేమియెఱుంగఁడుసంవిత్తుసాక్షి రూపంబునను
డుటంజేసితత్సాన్నిధ్యంబుననుండివచ్చెంగావున నిందా
క నేమి సేసితినోయనియూరకుండెడివిధంబు జెల్పు దద్వి
ధంబుచిత్తుసహాయంబునందెల్పు నాసంవిత్తు సాన్నిధ్యం
బు లేకున్ననూరకుండునను తెలివి లేకుండవలయు నాయ
హంకారంబెప్పుడుజాగ్రదభిముఖమగునప్పుడు సంవిత్తు
సాన్నిధ్యసహాయతాత్పర్యంబున సుఖంబుననుంటిననునె
ఱుకసంప్రాప్తంబగు నాసుషుప్తినుండితుర్యనామంబున
దుర్యావస్థనొందిబ్రహ్మానందంబనుభవించుచు నాభినుం
డితుర్యాతీతంబుననతీతనామంబుధరియించిమూలాధా
రమ్మున నరక్షణంబుపరమానందసుఖస్వరూపంబునను
డియథాప్రకారంబుగాతిరుగుసతతం బీయవస్థాపంచ
కంబులపంచదేహంబులుధరియించి యీపంచకంబులం
గూడునిదియోగియెఱుంగునితరులెఱుంగరా జీవుండాత్మ
వాసనాసమయంబున నవస్థాత్రయంబులందాటి వా
సనాత్రయంబులం ద్రోసివాసనయుద్రోష్యనాత్మైక్యాను
భవంబగుతదాత్మానుభవసారంబున బంచదేహావస్థాభి

మానభంగంబయిహృదయగ్రంథినాశంబున శుద్ధజ్ఞానం
బునప్రపంచంబు లేదనుటలుపపన్నంబుగావునసుషుప్త్య
వస్థయందుజిత్తుసాక్షియనిచెప్పుటలుపచారంబుశుద్ధసం
విత్తునందుబ్రపంచభ్రాంతిరజ్జునందు సర్పభ్రాంతిదోచి
పిదపలేనితెఱంగునభ్రాంతివిడినప్రపంచంబు లేదైనందో
చెనంటివేనిధవళశంఖంబుజూచిపచ్చన నిభ్రమసినసందు
పచ్చనలేదు తియ్యని పాలకుజేదన్న దోష భ్రాంతియా
గానితియ్యనిపాలకుజేదు లేదని నిశ్చయంబు సుజ్ఞానమా
గ్గంబుననున్నదున్నట్టుగా దెలియజగద్భ్రాంతిశ్రీగురు
కటాక్షంబునందీఱు నీవునుసద్గురుకటాక్షంబున స్థానత్ర
యవ్యతీతంబైనతుర్యంబున బరమానందంబునొం దెందు
మాసుఖంబుబుద్ధిచేత నెఱుంగంబడు బుద్ధికిదెలివిలేదన్న
నానిజంబుబుద్ధిజడంబుగావునబుద్ధిచేతగనుటలుపపన్నం
బుగాదైననుగన్నులుండినంగానిసూర్యునిదర్శింపంగూడ
దునేత్రోపాధిని సూర్యాంశంబైన నేత్రదృష్టి సూర్యుని
గన్నట్లు సంవిత్తుబుద్ధ్యుపాధినింగనునంతఃకరణప్రతిఫలి
తంబైనచిత్తుబుద్ధ్యుపాధినితన్నుదాజూచు నగ్నియంశం
బయినదృకు తత్సహాయంబునం దన్నుగన్నట్లు వృ

త్తిశూన్యంబైన బుధ్యుపాధివశంబున దన్నునాలోకించు
చుద్వివిధంబైనట్టిసుఖంబునం జెందు నా బుద్ధిశక్తియగుచి
త్తువాసనాచతుష్టయమాలిన్యంబు లేకుండుటం జేసిబుధ్యు
పాధినిదన్నుదాం జూచుక తననంతఃకరణోపాధియుపప
న్నంబగు వెండియుబుద్ధిశూన్యమనినచోంబోధతోం గూడెం
గావున శూన్యమనంగాదైనను సుషుప్తియగునా సుషు
ప్తియగుంగాకయంటివేని నాసుషుప్తినిర్వాసనమైయు
న్నియునం దేమియెఱుంగక పిదపనజ్ఞానంబునొందెడు గా
వునసుషుప్తిగాని దేబోధతోంగూడినదుర్యమాబోధ లేకు
న్నజ్ఞానంబగునువిషయాహంకారమాలిన్య వృత్తిశూ
న్యతయబుద్ధిశూన్యతయాబుద్ధిశక్తియైనచిత్తుసంవిత్తునం
జూచుచుసుఖస్వరూపుండగుటబ్రహ్మానందంబునంజొక్కు
చునాబాహ్యంబుమఱచునప్పుడుజ్ఞప్తిమాత్రుండైబుద్ధిచే
గాని తెలియరానివాడైయుండునా సమాధిసమయంబు
నమనోలయచిత్ప్రకాశంబైననెఱుకదక్కఁ దక్కినప్రపం
చంబు లేకుండునాసమాధ్యంతరంబున లయంబైన మన
స్సునకాబహిర్వ్యాపారంబుగలుగుజెట్లనిన రథంబున
దురంగంబులంబూన్చి యభ్యాసమారంబుననడిపించుచు

మధ్యేరథికుండూరకున్నయట్లాక్రమంబుగా నడుచునట్లు
బుద్ధికివృత్తిశూన్యంబైనదాఁ బ్రారబ్ధనాశపర్యంతంబునుగళే
బరంబుసుఖదుఃఖంబులం జెందినట్లుండు నాత్మాలోకనప
రుండైననాఁడితరప్రపంచంబుగనియునుంగననివాఁడైయు
న్నునని మఱియుమానీంద్రుండిట్లనియె॥సీ॥బ్రహ్మంబు నేనని
పలుమారుననవచ్చు బ్రహ్మబోధ మెఱుంగుభావమరుదు।
వేదాంతశాస్త్రముల్విభజింపగావచ్చు నాత్మార్థముల దె
ల్పుటయియునరుదు। సర్వంబులునురోసి సన్న్యాసిననవచ్చు
శూన్యమార్గంబులో జూచుటరుదు। అవిబద్ధ మోక్షంబులని
చెప్పగావచ్చు దానుగానిలకడదనరుటరుదు। తనువునర్థం
బుగురునివియునగవచ్చు। దాగి మొనసినలోభంబుదీఱుట
రుదు। మనసుసామర్థ్యమెఱిగెడిమర్మమరుదు। అంత జ్ఞాన
య్యోగాకుండుటయియునరుదు॥గీ॥కుసుమ వేదాంతసిద్ధాం
తసూటిపరులు। ఆత్మనెఱుఁగకయర్థముల్వ్యర్థముగను। జె
ప్పుచుందురులోకుల జెరుచుకొఱకు। నిజముని ష్ఠూరమైకల్ల
నిజములావె॥ మ॥ అరయఁ బ్రీతిపరాశరాత్మజుడు బ్ర
హ్మానందవర్షంబుగా। గురియించెన్నిఁకడీశ్రుతామృతలస
త్కోలాహలోల్లాసినై । గురుకారుణ్యమహాప్రభావ

మునఁగోర్కులీడేఱియుంగోర బ్రహ్మర్షీంద్రుఁడలరాజుతో
ననియెవాజ్ఞాధుర్యచాతుర్యుఁడై॥మ॥మనుజేంద్రాగ్రణియు
ల్లశారదుడు రామస్వామినింగూర్చిచా। లనమస్కారము
లొప్పఁజేయుచునుతుల్గావించెదత్స్వరూ। పునిదేజోమ
యుసూర్యమండలగతుఁబూర్ణాత్మునాదిత్యవ। ర్ణునిలో
కేశుబురాతనున్మలినహీనున్బుద్ధినూహించుచున్॥గీ॥రఘు
కులాధీశులోకాభిరామువిష్ణు। నజునపారచిదానందుహ
రిముకుందు। బరమపురుడౌచునేకమైపరగువాని। సంవిదా
త్మునిశ్రీరామచంద్రుదలతు॥గీ॥ మునులకెల్లఁజాలధనమైన
వానిని। బాపములనుజెఱుచుపరమపురునినన్నితాన్వయగు
చునన్నింటికదికమా। వానిదలచిమ్రొక్కువాడననుచు॥గీ॥
స్థారెనారదుండుసంభ్రమముల్గుడుచుచుమఱియుమఱియు
రామమహిమదలచె। మమతగలుగువారిమర్యాదగాబో
లు। మఱిగితిరిగియాడుమాటబాడు॥మ॥హరిరుద్రాదిసురు
ల్నవగ్రహములష్టాంగాదియోగప్రతు। ల్థరవర్ణాశ్రమయ
జ్ఞదానజపసంధ్యావందనాదిక్రియా। చరణుల్సప్తసము
ద్రములత్రివిధదీక్షాబ్రహ్మవిద్యాధురం। ధరులన్వేదపురా
ణశాస్త్రములుసీతారామునీవేకదా॥గీ॥ అనుచునిట్లుమా

త్మునఖిలాంతరాత్ముని। శాంతునీరజాక్షుసత్యధనుని । బ్ర
హ్మస్వరూపుఁడైనరామచంద్రస్వామి। సన్నుతించుచున్న
సమయమునను॥ సీ॥ శ్రీరాముఁడప్పుడు నారదమున్దరనిలిచి
మౌనీంద్ర నేసేవ సేయు। సన్నుతు మెచ్చి ప్రసన్నుండనైతిని
ప్రార్థనముల్వేఁడుముతనరననిన। నారదుండిట్లనె నానుతికి
ష్టమ్ము నీమూర్తి గన్నదే నేఁడు నేను। ధరఁగృతార్థుఁడ బుణ్యాఢ
న్యుండఘనుఁడ నాజన్మమిప్పుడు చాలసఫలమయ్యె । దపమీ
డేరెబండెనుదపములెల్ల । ననఁగమీపాదదర్శనమబ్బినపు
డేజితరంబాయెనద్వైతనిజము నేఁడు। స్వచ్ఛమైనట్టినీనా
మజపము చేత॥ శా॥ ఈరీతిఁ గొనియాఁడు నారదునిదాని
క్షించిసత్ప్రీతునిం। క। నావల్ల యువరంబు వేఁడుమను నాకా
కుత్థ్సతో మౌనిని। నైరేనిమ్మనికోరనిచ్చెదయతో శ్రీరామ
చంద్రుండయో। ధ్యారాజ్యంబునజానకీసహితుఁడై సర్వం
బు పాలించుచున్॥ సీ॥ ఇది రాఘవస్తవంబిదియుత్తమోత్త
మంబిదిసర్వసౌభాగ్యమిదియు ముక్తి। యిదినారదప్రోక్తము
దివేదసారంబునిదిరహస్యశ్రేష్ఠమిదిశుభాంబు। నిదితపస్సా
రంబునిదిపుణ్యపాకంబునిదిత్రికాలంబునజపవుహారు। పు
త్రమిత్రకళత్రపౌత్రాభివృద్ధియు నిచ్చకల్యాణంబు పచ్చ

తోరణములుపాడియుబన్నసంభ్రమములింట।గలిగియుం
దురుసంపూర్ణకాములగుచు । బుద్ధివాక్కాయకర్మము
లూర్వకర్మ।మైననంటదుపరియించునట్టివారి॥ క॥ గీతా
నామసహస్రము।సీతారామ స్తవంబు।శ్రీగురుకరుణ।స్ఫూ
ర్తిబఠించును నెవ్వం। డాతనినారాయణసముడం।డ్రుమహా
త్ముల్॥వ॥అనియిట్లువ్యాసుండుఫల్గునునకెఱింగించెననినవి
నిసంతుష్టాంతరంగులై శౌనకాదిమును లటమీదివృత్తాం
తంబేమి చెప్పెనెఱింగింపుడనిన॥క॥వేదాంతతత్త్వనిశ్చ
యు । వాదాస్పదధర్మచరితునుదేవసుతా।వైదర్భీస
త్యాత్మామోదక్రీడావినోదమురళీనాథా।మాలిని॥సము
ఖఘనవిలాసీనుప్రసన్నాత్మవాసీ। భ్రమతిమిరదినేశాభ
క్తలోకప్రకాశా।అమితగుణచరిత్రాయార్యసుస్తోత్రపా
త్రా।విమలప్రణవసీమా।వృష్ణివంశాబ్ధిసోమా॥

గద్య॥ ఇది శ్రీరామచంద్ర వరప్రసాదలబ్ధ కవితావి
లాసశాండిల్యగోత్ర పవిత్రకృష్ణయామాత్యపుత్రవినుత
గుణధైర్యమల్లనార్యప్రణీతంబైన శ్రీరామ స్తవరాజంబ
నుమహాప్రబంధమునందు హరిధ్యానపురస్సరంబైన శ్రీ
రామకృష్ణస్తోత్రంబును ధనంజయుండు సుజ్ఞానకర్మభక్తి

ప్రశంసజేసిన వ్యాసభట్టారకుండు సవిస్తరంబుగా దత్త
ద్ధర్మంబులం దెలుపుటయున్నది ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీరామ స్తవరాజము-ద్వితీయాశ్వాసము.

శ్రీమద్దివ్యభవకారణ। ధీమన్నుత దేవ దేవదివ్యమునీం
ద్ర। క్షేమంకర వేదార్థ। ప్రేమాస్పదజనవిహారి శ్రీకృష్ణహ
రి॥ వ॥ దేవా సూతుండు శౌనకాదిమహామునీంద్రులకిట్లని
యెనట్లు శ్రీకృష్ణద్వైపాయనుండు కౌంతేయాగ్రజుంగ
నుంగొని సర్వప్రపంచంబు మనోవికారంబు గావున మన
స్త్యాగంబు సేయవలయు దన్మనస్త్యాగంబునకు గురుసేవ
కారణంబని యిట్లనియె॥ గీ॥ తల్లిదండ్రి లేని తనయుని పోలిక
సతికి పతియు లేని చందమునను। గురువు లేని విద్య కూడదెం
దులకైన నజునికైన నిజము నరసి చూడ॥ గీ॥ తల్లిదండ్రిగలరు
తగ జన్మజన్మాన। నరయ బంధుమిత్రులట్లకలరు। తన్నుదె
ల్పు గురుడు తగదొరకడు భువిదొరుకు నెల్లముక్తిదొరుకు

టధిప॥గీ॥తల్లిదండ్రిఋణము దైవర్షి ఋణమును ।దన్ను నె
ఱుఁగదీయుతత్వమందు । బరమగురునిసేవపాటింపకుండె
నా।ఋణముదీరదండ్రురూఢిమునులు॥గీ॥ సూచకనిషిద్ధ
బోధకనాచకులను। గడగికామ్యకర్మసమయాచారుణులు
ను।ననగనైనమంద్రుదేశికులందులోన।సద్గురుండగుకార
ణాచార్యవరుడు॥గీ॥అట్టికారణగురురాయడైనవాడు ।
రామభగవానులేకానిసీమలోన। నితరజనులుతన్మెఱుగం
గనెంతవారు।నరుడుగురుడనిపలుకుటన్యాయమధిప॥సీ॥
సద్గురుధ్యానాత్మసంపన్నుడగు వానినరకాలివ్రాతయెవ
నికిలేదుసతతంబుకారణాచార్యుజేరినవానికినగోరబో
లనెవ్వనికిగాదు।శ్రీగురుశుశ్రూషసేయనేర్చినవానిచరణ
రేణువుసమంబెవరుగారు దేశికప్రీతిగాదిరుగనేర్చినవాని
సరిసహస్రాంశమెవ్వరునుగారు।దానమానచాంద్రాయ
ణధ్యానవిహీన।మంత్రతంత్రాధ్యయనజపమర్మకర్మ। తీ
ర్థయాత్రాదికస్నానదివ్యధర్మముః । లైననాచార్యుజేరిన
వారిసమమే॥క॥గురుశుశ్రూషలుసేయని। నరకడుసంసా
రమనెడినట్టేటమునిఁగి।గిరుణస్థపుబొంకైయిహ। పరము
లులేకుండునెందుపశుకముఁడై॥క॥ గురుబోధనెఱిగస

ట్లా। పరిపరివిధమైన శాస్త్రపారవ్యసనం। జెఱిగించు నేపు
రుషార్థము। పరిపక్వము గానివారి భ్రాంతులు గాగ॥ క॥
పరసత్తములను కారణ। గురుచేతను దాను దెలియగూడిన
యట్లా। నరక ప్రసిద్ధ వాసనకిరవౌ పారవ్యసనము లెరుకకు
నగునే॥ వ॥ అనినవ్యాస భట్టారకునకు షణ్ముఖుండిట్లనియె॥
క॥ అయ్యాగురువుల చరితం బెయ్యది నేటీమవార లెవ్వరు చే
పుమా। నయ్యోపాతర తెలియదు। అయ్యా శమ షణ్ముఖ మె
ట్లులా వారంబుల్॥ క॥ కారణగురు మహిమంబులు। వారికి
శుశ్రూష సేయువర్తనలన్ని। న్దేమగడ సేయవయ్యా। సూ
రిజనస్తుత్య చరితసుస్థిర భరితా॥ సీ॥ అవిగాక బహువిధం బై
నసంసారముల వ్వారలనడవళ్లు పౌరుషములు। మాయాశరీ
రమర్మంబులు పురుషుండు రమణులపడు విరక్తి త్రోవ। మో
క్షాధికారము ముక్షుణ్ణు కారణాచార్యు జేరెడు జాడ సాంఖ్య
ముగను। దెలుపు ముమఱి యేమి తెలుపంగ పలయునో నన్ని
యు నెఱిగింపుడనుచ్ఛ పాలు। తోడ వ్యాసుణ్ణు సెప్పంగ వొ
డగన్నిట్లు। రాజయోగంబు తెల్పు కారణగురుండు। వానిమ
హిమలు సంసారవర్తనములు। ముందు గా దెల్పు మంతకు
మున్నె తెలియు॥ క॥ మాయా సంసారంబులు। రోయుక గురు

మహిమ దెలియరూఢులుగలవా। కాయమనిత్యంబని గురు
రాయని చేబడక తమకు బ్రతుకులుగలవే॥

—*జీవవిచారఘట్టము.*—

సీ॥ జీవునిసంసారచిన్నెలావూలాగ్రముగ జెప్పెదను
విను మొదల మొదల స్వప్రకాశమునను చనుసహస్రావమా
వరణవిక్షేపమైస్వస్వరూపు। మఱపించుపురుషుని భ్రమగ
ఱపించినసిందుచే నెద్దియు నెఱుకలేక। వెనుకముందెఱుగక
వెఱ్ఱిపట్టినవాని విధమున నానచే వెతలబడుచు। వెతలుపొ
సుకొంచు గొదవని మోహాతిశయము చేత పట్టి జాలిగోడు
గుడుచుచుండుగాక ఘుడిసియి స్తటనైనతోడను మాలిపో
డుదుఃఖజీవి॥ క॥ ఆవరణమనగ మఱపే। కావున దాసన్నవ
న్నుగానకయుండ। న్నేవిధమునచానన తా। నైవేఱేభ్రాం
తిపెట్టునాత్మునివత్సా॥ క॥ విక్షేపశక్తియనగా। మోక్షవ్య
తిరిక్తమైన మోహవికారాల్లక్షలపర్యస్తంబులరక్షణము
నదోచు గాపురంబులకిరవై॥ అదియునుంగాక॥ క॥ జీవుండి
ట్లుతనక్రియభావనచేగలిగెవానిప్రకృతుల్వినుమా। కైవ
ల్యంబునదబ్బర। గా వేరొకకల్పితుండగలిగెన్నపాలా॥ క॥
అనినవిని రాజేంద్రుండును। నవఘుని బాకారమునన సాకా

రంబే।యనుశునగలిగెనుజీవుడు। తనువులుమూడెట్లుదా
ల్చెతద్విధమెల్లఁ॥గీ॥ తెలియజెప్పుమన్న దేశాధిపతితోడ।
ముసికులాబ్ధిచన్ద్రుడనియెనిట్లు।రాజవర్యవినుముబ్రహ్మస్వ
రూపంబు।మొదలుగానుబోధపదిలపరతు॥ అదియెట్లనిన
సీ॥ అమలమైస్వచ్ఛమైయాద్యంత శూన్యమైశుభ్రమైఘన
సంవిదభ్రమగుచు।నిత్యమైసత్యమైనిర్మలాకారమైయంద
మైయానందకందమగుచు।పూర్ణమైదివ్యమై బోధస్వరూ
పమైబుద్ధంబునైస్వతస్సిద్ధమగుచు।నమితమైనిర్వేద్యమై ని
రంజనమైపరంజ్యోతియైమహావర్ణ్యమగుచు। నద్వయబ్ర
హ్మచైతన్యమైవెలుంగునట్టిబైటనునేమిగన్పట్టుచెట్టు।లై
నయిబ్బంది తెల్విక్కైలేనిదెకలిగెననవలనెరజ్జుసర్పగతివన
ఘు॥ క॥ లేకేగల్గినపురుషుడు।యాకల్పితుడనగయాతడౌద
బ్బరనా।లోకించితామహత్త। త్త్వాకారంబైనయీశుడ
య్యెంచీనఁ॥క॥అయ్యాయుత్తమమధ్యమ।నియ్యోహంబ
నెడినహమునిగుడెన్నినుమా।వెయ్యేలికనియ్యోహం।బై
యొప్పెడిభౌతికాఖ్యహంకృతివలనఁ॥గీ॥అవిశక్తియుక్తు
డైతమోగుణీయునై।జ్ఞానవికృతితోడగానబడుచు। కడక
తోడవిశ్వకారణదేహియై।రూఢికల్పితుణ్ణుపుడ్రుడయ్యె॥

క॥ ఖ్యాతిగ భూతోత్పత్తికి యాతఁడె యాత్మ స్వరూపుఁడా భూతా
త్మ॥ యాతని చూపే కాలంబే తరి నిండిన సుకళ్త్మి నెరుఁగుము బయలా॥
గీ॥ గగన విస్తీర్ణమై గాలి గాలి చుట్టి పట్టి కుధియింప గా నగ్ని పుట్టె
దీని వేఁడిమి జలమంద్రు వేత్తలు యుష్మతోఁ నట్టి నీరంబు బలుప
యాయె వచిన నఘూ క॥ ఈ రీతి పంచభూతము లారయి కల్పింపఁబడి
యున నికలయంబిం భావాంబిజి వ్యష్టి శరీరంబని పించుకొనును పృథ్వి

— పంచీకరణలక్షణము. —

నా॥ వ॥ ఇనుమూఁడ చవింశతి తత్త్వనిర్ణయంబెట్లన్న నీ పంచ
భూతంబులను రెండు రెండు గా భాగించియుంగులో నొక్కొ
క్కదాని జాంశంబు లుంచక నొండొంటి నాలుగేసిగా భావించి పం
చీకరణయంబు చేశ్ర్తతంబు యెట్లన్న ఆ కాశార్ధ భాగంబు
జ్ఞాతృత్వ [illegible] వాయ్వగ్ని జలంబు ములఁగూడిన నో
బుద్ధి చిత్తాహంకారంబులయ్యె [illegible] సాధక భాగంబు [illegible]
[illegible] ప్రాణాపానవ్యానోదాన సమా
నంబులయ్యె [illegible] సాధక భాగంబు [illegible]
భూనీరమారుత [illegible] ప్రాణజిహ్వాచక్షుస్త్వక్ శ్రోత్రంబుల
[illegible] భాగంబు [illegible]
ప్రథంజన [illegible] గంధస్పర్శ శబ్దంబులయ్యె [illegible]
[illegible] భాగంబు [illegible]

మీ రాంతరిక్షంబులంగూడి గుహ్యపాణి పాదవాక్కులయ్యె యిట్లుం
చవింశతితత్వాత్మకంబైన స్థూలదేహంబింకకర్మజ్ఞానేంద్రియషట్
కంబును పంచప్రాణము నూబుద్ధులంగూడి సూక్ష్మాంగంబను లింగశరీరం
బయ్యె నీ రెంటికి కారణంబగుటన విద్యాకారణాంగంబయ్యె నీ దేహత్ర
యంబులంగూడి జీవుండు జాగ్రత్స్వప్నసుషుప్తులను నవస్థాత్రయంబు
లంబడి పొరలుచు మాంసనిర్మితంబైన యస్థులకాయంబున నంద
హంకారమమకారంబు సేయుచు దేహాత్మభావంబుల తన్నుదా నెరు
గక కర్మంబులు చేసి స్వర్గనరకంబులం బొందుచు క్షీణభోగంబుల
సర్వజంతుకోటి నిద్వారంబులం బుట్టుచు జన్మించు చెడలేని దుఃఖంబు
లం బొందుచుండుగాని సద్భోగకరక్తుండై శాంతహృదయుండగు
చు యాత్మోపాసనావిశేషంబుల చిత్తంబు నెల్ల నేరదవెట్టిన్న దినము
ము॥ గీ॥ ఓయు నైరృతిచేతను నడుకుచుండు॥ మాత్రయుణసంయుతం
బు పైమురికితోడ। ... గశరంబులు ప్రేవులు నిండియుండు। యిట్టిదే
హంబులందవస్తే... ॥ సీ॥ బయి నిహీన మహిదుఃఖబహుళమాకా
రంబు యెంగిలిమంగళంగభూమి। తేరన వ్యాలపోషు దేహస్వరూపం
బు రోగాల పుట్టియారోగ్యకాదు। భయముల పుట్టిల్లు పాతకంబుల
బొందియము బాధిగ్గ స్త్రీయాయలతిరొబొడలు। మలమూత్రరక్తమాంస
సమిచెమడో కృమి ... కూలి భామలీకష్టతనువు। తోకపురుగులగుంటు
యాత్మలతి ... పాటులకడిగట్టు యాశరీరం। మందలా
కాంక్ష సౌఖ్యమలతమగోరి। కోరికష్టపడ ప్రాయముకైరి జనులు॥ సీ॥ క

ణములు లోభము లౌంఠ్యములు గరిశలు యీశలు తలతోకయవధి
నారు। సకలావయవములు సంగత్రయోర్బులు గులగోత్రసంగాధన
ములు పొలంబు। ముందు సంస్కృతి దోష్టము మతకర్మము గాడి పంచేం
ద్రియంబులు బల్మిపలువు। పూర్తి యోవిషయముల్ క్రూరముల్మేతలు
ప్రేమాతిశయములు పెన్గొట్టె। ఋణము దుఃఖము శిఖము బాధలు రోత కుడి
తి। కాపురము చెడు మూహం బెకల్ల తెల్వి। బ్రహ్మ ముందునదో దినభ్రాంతి
గొల్లి। ముని జాలను పశువులకిట్లున నఘచరిత॥ క॥ ఈరీతి బహుప్రాయములు
నైరోషద్వేషులైదు రాచారులున్నని। వారును వీరును మీమా। వారని
స్త్రీవాంఛదగిలి విషులైరి నృపా॥ క॥ ఆలుంబిడ్డలకొరకై। జాలింబడిథ
నముగూర్చి చచ్చిన దనకా। వేలాకోలము నొందును। స్త్రీలోలుండైన
వాడు చెడిపో బాడై॥ గీ॥ కాంత దగిలిన వారికి కలదె సుఖము। వారిపో
షించుటకు చాలవనరిపసరి। తిరిగి తెచ్చినయది వాము దిన్న వెనక। యెం
గిలైనను భక్షించుటిట్లు గాక॥ సీ॥ బహువిధరోగంబు భార్యానుభో
గంబు సిగ్గులచేటు నీ స్త్రీల కూటు। మత్యంత పాతకంబు గనా సంగమం
బిహపర దూరంబు లింతి పొందు। దుఃఖస్వరూపంబులో యి జేక్షణ పొం
దులు ద్బంధమరణంబుల విద చెలిమి అతి ఘోరనరకంబు సతులలోల
త్వంబు తలయొత్త రాములు చెలులగోష్ఠి। గాపురించెడి సంసారకష్టపా
టు। రోకమాటి బ్రతుకరణ్యరోదనంబు. లేమి జెప్పుదు లేహ్యముం చెరిగి
దీని। సన్యసించిన వాడిబోవా ఉదధి పా॥ నీ॥ యిల్లు వాకిలి రోసి యిల్లాలి
నెపవాసి చుట్టపక్షులను సారిదిర్గోసీ। బస్తి వాసులు వీడి వాంఛలు

...ాడిస్తాంతులు దిగనాడిపోలి విడి। యాడిక సోకోర్చియవమాన ములు నోర్చిన దవడి పాకార్చితోడు సదీర్చి। కత్తృకత్వములు మీరక ...స్సుల్లడ శత్రేరి భావంబులనదిరి భ్రమల గేరి। నితరసంగంబు లెల్లను నేపా... కుచి చియలెమువాతూరు ...యుంటి యాశవిడిచి తిరిగి చూడక దాబయ ...నడచి। పరమ...య వేరజ్ఞ సాఫల్యమునము। సీ। సంగవిరక్తుండు శృంగారయు...ండు సంగవిరక్తుండు సర్వదాత। సంగవిరక్తుండు బంగారు బిడ్డడు సంగవిరక్తుండు సర్వసముడు। సంగవిరక్తుండు సంతతానగుండు సంగవిరక్తుండు సంభ్రముండు। సంగవిరక్తుండు సంపూర్ణవి...ముండు సంగవిరక్తుండు సమ్మతుండు। సంగవిరక్తుండు చిత్రశాంతిపరుడు। సంగవిరక్తుండు దేవతాసముడు ఘనుడు। సంగవిరక్తుని సరిసాటి జగతి గలరె। సంగవిరక్తుండు పూజ్యుండు సభలలోన॥ తా॥ ఈ వరగర్వముం విడిచి యీశ్వరునందుల శ్రీ...ఘటిగా। భావనని...యూడుచును పాడుచు। శ్రీహరి నామకీర్తన...చేయుచున్న...లంగను నెవ్వడు చేరువాసిదే జీవనమున్వివేకమును సిద్ధము పొందవతంత పావనా। గీ॥ పాండవులు తెనువిమకర బ్రహ్మమైన। రామకృష్ణల నామకీర్తనలమహా... లేమి చెప్ప...ధాత్రిలో నెవ్వనైన। వాంఛను

— నామకీర్తనవిచారఘట్టము. * —

కమారు బల్కు పావనుల జేయు॥ గీ॥ నామకీర్తన సరిసాటి భూమి గలదె తెలియ నేరని గూఖు...యాత్ర। లంమ దేవతా సేవలన్నిం।

చునుండ, బట్టికతిరుగ్రహచారబాధగాక॥క॥ జారుండైన నువ్యర్థా|
చారుండైన సుగృహస్థసంచారుండై| శ్రీరామాయని యొకపరి| పొరా
సినఁజాలు వానిమారేడులకుఁ॥సీ॥ తెల్లవారకతొల్లి చల్లనినీటిలో వా
యుకొనుడ తెల్లవఃఖకువారు| నిరుకావులుగట్టి నీళ్లుదర్భలచేత సవ్యా
పసవ్యముల్ జల్లువారు| బిగుసుకముక్కులు బిగియించి గొబ్బుగుచు
మాగన్ను వేయుచుతూగువారు| సాముజేసిన యట్లు సాగిలబడిపడి
ప్రొద్దుక్కైనిల్వబోవువారు| బిరబిరను చెట్లుచుట్టును దిరుగువారు| నే
య్యిజిడుగులునగ్నిలో వేయువారు| వైశ్వదేవాధి పూజలపరలువారు|
కీర్తనలు సేయువారలకిందివారు॥క॥ ఆత్మారామముచేహరి| కీర్తనప
రుడైన వాడుకృష్ణాయనుచుఁ| మూర్తిభజించి యొక్కుమ| హృ
త్క్షేత్రములో స్వామియొద్దయుంచుకయుండుఁ॥సీ॥ అనిశంబునారా
యణాయని చెలరేగియాట పాటలమురుమాట లేక పిలుచుచు ప్రత్యక్ష
ములుగోరి తలచుచు ధ్యానించి పరవశత్వమునఁ బొంది| తెలిసిమరచి
న యట్లు తెలియకమరు పుత్రోనొందు నెట్లుంట నెరుకపడక| నున్నచో
టనుతనకుండంగనైవక బాలునిలీలనిర్భయుడునగుచు తిరుగుభక్తిని
వెనువెంట దిరుగుచుండు తడవులకుగన్న శ్రీరాముతల్లిబోటి| మునుగద
నుతుబాయుజాలనిముద్దులట్లు| పరమకారుణ్యనిధియైన హరిన్యపాలా॥
క॥ వినవయ్యరాజచంద్రా| మనుజశరీరంబు లెన్నటుంచిదింగా| పు
న పురుషార్థముగనుగొను| ఘనులకునల్లారుముద్దుగా విహరించుఁ॥
ముక్తియును॥క॥ శ్రీరాముక...పులకుపని| దారుణినైన ...

న వారికిఁ। జేరే దేవదయచేతను। నారదయుండొక కథ గలదది వినుపిం
చుఁ॥ క॥ నారదముని శిష్యుండా। శ్రీరాముడు విప్రముఖ్యుడాతండో
కనా। డారాధ కృష్ణమూర్తుల। జేరెన్నెర్పోప్పవారు జేరిరి వానిఁ॥
క॥ ఈ రీతి బలుక్రమా వానికి। నా రాజేంద్రుండు ననియెన యర్హ్యవాడే। తీరు
న జేరను జేరిన। వారే రీతులను జేరవచ్చిరి వానిఁ॥ వ॥ అనిన కృష్ణద్వై
పాయనుండిట్లనియె॥ గీ॥ శరణు శ్రీజానకీనాథ శరణు శరణు। శరణు
శ్రీరుక్మిణీనాథ శరణు శరణు। శరణు శ్రీరామ రఘురామ శరణు శర
ణు। శరణు శ్రీకృష్ణ హరి హరి శరణు శరణు॥ వ॥ అనుచు భూసురుండు
శ్రీమన్నారాయణమూర్తిని నుతించి యిట్లనియె సచ్చిదానందనిల
యా నీవు రామావతారంబున బాలుండవై యుండు నెడ విశ్వామిత్రుం
డు తన యాగ సంరక్షణంబు కొరకు మీ పట్టణంబు ప్రవేశించిన యతనిం జూ
చి యా దేహేంద్రియాది ప్రపంచంబు కొరకు స్వర్గంబు గాంక్షింపవల
నె దానిదీనివల్లన య్యెడు సుఖంబు లేదెట్లన్న నాస్త్యవస్తు కామాయస
ర్వం ప్రియం భవతియని వేదవచనంబు పలుకుగావున కామంబులు నిర
ర్థకంబులై యుండునని మిమ్ముం జూచి విశ్వామిత్రుండు ఓ రామా
యీ దేహికి దేహంబు సుఖదుఃఖమూలంబగుట నిశ్చయంబందులకు నై
ష్క్రియితిహాసంబు గలదు తొల్లి శుకుండు తండ్రి చేత ననుజ్ఞాతుండయి
మిథిలానగరంబు ప్రవేశించిన యతనిం జూచి జనకుండిట్లనియె నీవు సంశ
యింపవలదు నీకు దేహేంద్రియాది ప్రపంచంబు గలిగినట్లు యుండగా
నీకు దేహంబు లేదు నిన్ను నీవెఱుంగుము నిన తండట్లు చేసెఁ గావున ౯

ఘువీరా నిన్ను నీవెరుంగకున్న మీరు నేనే బ్రహ్మనని మెరింగి కెరటుము
న్నని నెన్నెదంగ వేసి పుగురుశిష్యన్యాయంబు నడిపించుటకై తేకుబడియును
న యాగాయంత విచిత్రంబదియునుంగాక మారీచసుబాహు వధయును
శంకరుధనుర్భంగంబును సీతావివాహంబును పరశురామ పరాక్రమ
భంజనంబును అయోధ్యా ప్రవేశంబును కైకా కారణంబున దండ
కారణ్యప్రవేశంబును ... గంబును పంచవటీ సరోవరంబున హను
మద్దర్శనంబును సుగ్రీవ సంభాషణంబును వాలిహరణంబును సుగ్రీవ రా
జ్యాభిషేకంబును జానకీ కోరకన్న ... సముద్రబంధనంబు
ను విరూపాక్ష ...
... కుంభనికుంభ ... రావణ
కుంభకర్ణ ముఖ్య రాక్షస సంహారంబును విభీషణులంకారాజ్యాధి
ష్యంబును జనకపుత్రి గూడి సకల వానరులతో భరద్వాజాశ్రమప్ర
వేశంబును గుహభరతశత్రుఘ్న దర్శనంబును తత్సర్వజన సంతోష మో
త్సాహంబును గురుమాతృజనప్రియంబును సకలజన సంతోష మోత్సా
హంబుతో అయోధ్యాపట్టాభిషిక్తుడై ప్రభక్త వాత్సల్యంబుతో సుఖం
బుండితనిదివించి కురియుక్త ... వతారంబున నేక పరాక్రమంబులు
చేసిన దారువేలనూర్లుయైన మంత్ర ... స్త్రీలతో డంగా క్రీడలం జెలంగు
దేవుండవు నీవు కావె యిట్టి నీకు యినేకనమస్కారములు చేసెద చేకొ
నవే శ్రీరఘువీరా సచ్చిదానంద నిత్యపరిపూర్ణ ప్రభావ స్వరూప॥౯॥
అను ముని ప్రముఖ్యదారామకృష్ణుల | పాడియాడుచుండి భక్తితోడ

మరియుఁ శరణటించు పరిపరివిధముల పాండవాబ్ధిచంద్ర ప్రకటితెనిట్లు

—*శ్రీరామస్తోత్రఘట్టము.—*—

మే॥ శరణన్నంగరుణింతునన్న బిరుదుజ్జాలంబులోఁ జాలెసా। శరణో
న్నాయన రావదేమి వినవో సంసారతాపత్రయం। బెరుగన్నియదో
నిండు లేవా చెప్పుమా యీనిదఁయా బుద్ధినే। మరిశ్రీమున్న విభీషణా
దులకు రామా యోతెఁరఁగా వమ్మటే ॥౧॥ పరగేరావదే శ్రీవగానవో
సురల్స్పర్ధిఁ జంచిరో సాంనగా। నరుచిఁ సాక్షి శోయాంజనేయు
నిపడెఁ నస్మింశత జానకీ। శరణార్జంబులు నొచ్చినోయి శరదేశపు
శిసంరక్షునే। మరిత్రోమండు కుయింత నేప్పుదగ రామా యోతెఁరఁగా
మటే॥౨॥ శరణన్నాకలయాప పల్పరిహరించఁ రాముడుండంగనే॥
వెరపేలంచు నుపిన్న పెద్దలు బుసుల్వేదాంత శాస్త్రంబులు। స్మరయు
న్నమ్మి విభీషణాదిఘనుల నొప్పించుటల్సాక్షిగా। మరినిన్నమ్మితి కా
వుమీదయను రామా యోతెఁరఁగా మటే॥౩॥ కరులఁ శిష్యులతెల్లిదండ్రి
సురుభ్రాతృంబులనప్త ఖ్యాలఁ। శరణన్నారికిన్ని నే సహాగనాసాప్ప
భావికల్పంచన। ల్నెరుపొంగా పున నాస్వధురఁ మిదిగో నే మానసిధ్య
మే। మరకాపన్న శరణ్యనీశరణు రామా యోతెఁరఁగా మటే॥౪॥ ధర
లో దొల్లిటివారు నేను సహాగా దైన్యంబు సన్వేదము। ల్వెరపేలంచనుని
య్యావే యభయము ల్నేఁ డేమి పింతాయనా। శరణర్థిఁ దిగనాథ రాదెవ
గవాసర్వేశనీపిచ్చరమే మరినన్న్పుడువారలెవ్వరిక రామా యోతెఁర

రోమణే॥౩॥ శరణాగతమే విభీషణున కాచంద్రార్కముగా వానసఁగెదే
వరలంకాపురి దారబోస్తిరముగ నాఁటికి రామాయణా| ఘనాస్యం
బులుదేవేంద్రుని జయించుకై త్రేనన్నురక్షింపుమీ| దురుమాటాడిన నింక
యానసును రామాయో రఘుశిరోమణే ॥౪॥ అలవాడు కానిబిల్వ నాక
భయమాయో కాశవాసివైనని| బలు కావ్యము సత్యమాజనా నను
కాభాగ్యంబు నా దెబ్బదో| తెలివిచే నేరక విన్నవించితిని చేతికైన సుత
శ్రీపుణి నిర్మలనీవేగతి కావవే దయను రామాయో రఘుశిరోమణే ॥౫॥ శ
రణాపన్న శరణ్య రాఘవ వేహేచ్చానా నుపస్తాపకుఁ| ద్వివనిఁ బిన్నవి
నీకుకట్టడగదని వేగత్తేసుమా| శరణంబన్న విభీషణాదుల దున
స్తాపంబు వారించవే| దురంతకశేషవ్యర్థసేవ యోశయమ రామా యోగ॥

—* శ్రీకృష్ణస్తోత్రములు *—

ము॥ శరణంబిచ్చువారుకు దేవయిదినోసంసారతాపాగ్ని యానంబరు నైన
చ్చెనుబులింక నాకెవరు దిక్కు నన్నరుసీవిచ్చెదే| దురితసమూహములు
నుంటన గుసాయుజ్యంబౌనట్లున్న నెంచి వాసుదేవ శ్రీదితోనేను దబ్బరవి
కృష్ణాయా పహోద్దారక కా॥౧॥ కాళిందీనదిచెంతనీపుడు రక్తిగానంబు
నేయంగనా| వేళనాఁటిక మిమ్మాకుండి నగతో వెంటాడనేను టి
వోతాళంబాలక నాదుకుయ్యఁడగనంత కనాగిటుంజ్ఞప్తిచేసి నా మేల్కీతె
ప్పనవారిగా బిలకుకృష్ణాయాప॥౨॥ మొవడో రక్షకుడంచు కుయ్యడ
గవచ్చెనంచు నా కాశవా| శివలెన్నకట్టునుడివస్తివిదిగానీనూ

జనీవేమి నే। తుపునాక స్వామి నాటి కూరక నైయుండుఁ జేతగాదేని
పూనవలెఁ తప్ప నైయుంక నేఁడహహా కృష్ణాయాపదోద్ధారకా॥౩॥
ధరలో తొల్లిటివారు బిల్చినవుడే దాసుండవై వారికిఁ । బరగెఁ
జెప్పఁదు బంటువై తిరిగితప్పా నేఁడు నాపక్షకొ స్సైరగన్నప్పుడే మేమివ
చ్చెనొయి వినీకు సంబు నాకేమియా। చరణ త్రవ్వను యుంక నీదునను
కృష్ణాయాపదోద్ధారకా॥౪॥ అలుకన్నా నిపతివ్రత ద్రౌపదియంబ
త్యంతమనుఁ ధర్త్రకుఁ। వలదాగులు గులు రక్షరతిలోన త్రిం
పనాకతితో వు। ద్రుల నేడ్పించిన గానికొందరికిఁ యు క్రూరు నాకతితో
నే। చలమేలయ్య ప్రియంబె నీకు మరి కృష్ణాయాపదోద్ధారకా॥౫॥
కరి ప్రహ్లాద విభీషణాదుఁ విసతఁ కొంతేయుఁ ద్రౌపదిఁ । మరి
యున్నార్తుల నీవు బ్రోచుటలు ప్రామాణ్యంబులౌ నేని నా। మొరయా
లించువు లేకయుండిన నిదేమింటికి గల్గెనా। స్త్రిబుముల్బరనీవ
బద్ధమిక కృష్ణాయాపదోద్ధారకా॥౬॥ ఇలయింతవ్వదెయిల్లు దూరి
సతులఁ వేశ్యంబు గానవ్వా। రలవెన్నల్దిని శారచోరతతిఘాతకఁ
స్వామివై నేడు నా। చెలులేపిల్వగ నేమిరావలనివ స్తేనేరికిఁ జుల్కా
నా। చలమేలయ్య దుర్మార్గముల నీదు దయ కృష్ణాయాపదోద్ధారకా।
౭॥ ప్రతినల్ జేసిన గాని రాదికనహాపర్యాచ కాళ్ళించి దేవత కామా
తురవృత్తి నేనిపరదేశిన్నని నే నేని నేగతి లేకుండిన వాఁడ నేనియెవని
గ్రైకొని వా. జ్ఞాని సంజ్ఞాత బాహ్యకృతి నేని బ్రోవు మరి కృష్ణాయాపదో
ద్ధారకా॥౮॥గీ। అనుచు నిట్లు విప్రుదారా దుకృష్ణుల। జీవజీవకారు

స్త్రీలతో గూడ । గూడి చేరవచ్చి కోరిన యర్థంబు । లిచ్చుచుండుదు రెంత యేమి
వలయు ॥ గీ ॥ అనిన వారిని చిత్తమం దిట్టి పూజల । దనిపి విప్రుడ
విహంధ ధన్యులారా । యితర మెల్లమీ నిలింగుండవలె నన్న । సత్కరించి
యుండ్రిసార్వభౌము ॥ క ॥ ఈ రీతి రామకృష్ణులు । నారయగా విప్రవ
రుండు మహాశ్చర్యపడియా । చారిత్ర మెవరు చదివిన । వారికి యిం సుఖము
కలదు పను భూపశా ॥ సీ ॥ అనిన మునికి రాజు అశ్చర్యవానిచేట్టు । బలికెన
న్న మునిరాయ ఉత్పల్లియా స్త్రీ । తోడ విప్రుడభయమిమ్మని శ్రీరాము । చం
ద్రు వేడుచున్న సమయమునను ॥ క ॥ గగనవీథి నుండి జగ మెల్ల మ్రోయం
గ । భయపడకు కుటుంబము బాకు వాక్య । మొకటి వినగబడియె సకల లో
కులు దీర । వానిమహిమ తెంచ వశమె భూప ॥ క ॥ ఈరీతి గన్న వారికి ।
శ్రీ రాముండు కృష్ణమూర్తికి స్త్రీ సహితముగా । కోరిన కోర్కెలిచ్చును
జీవనయాత్ర వేళ వరిగ చెరవలసె ॥ క ॥ ఇటువంటి భక్తి చేతను । కు
టిలంబగు చిత్తవృత్తి గోరక మున్నే । పుటుకున జందెము దెంచిన ।
నట్టనల వేమకిక్ గలదె నరనుత చరితా ॥ సీ ॥ ఇంటితో నైన నిల్గాలి
తో నైన నగరి కప్పుల కైన తెగువజేసి । కావికోకలు గట్టి కప్పులు బిగి
యించి బోడితలతో మెడబోచ దీసి । కుంచె కోలయు బట్టి నిండుబ్బాడిదె
బూని పూసలు మెడగొన్న వేసి చేత । జపమాలగరియించి జనులు గన్న
ను చోట హరిహరియనుచు కొంచువాడు కొంచు । వేషమందరంగ భిక్షకు
వెంటవెడలి । తిరిగి యెదురిక గలబోటు తినగ ముద్రిగి । విషయ సం
గత్రయంబులో దిగువాని । కేడ సన్యాస మరి వాని కేడ గతులు ॥ సీ ॥

కామాంధుడై కన్నుగానకంటయినట్టి పణతులముట్టంబుపడ్డవాని
క్షీణపుణ్యంబున స్త్రీగోసజాద్వి గర్భము నేత్రోవంటుబడ్డ
వాని । దొలగ ద్రోయగరాని దుర్జనాగమిసంత వైశ్యనంగడి
యంటుబడ్డవాని । దబ్బరతాటోట్ల దరిగినాయుధుచేత వడిపో
వ ప్రేతంబుబడ్డవాని । దొలిజదువుల ప్రాయశ్చిత్తములను చేసి । దంట
బాయక సద్గురువెంట ద్రిప్పి । యంటుబాపగ యలనడిమింటిలోన ।
గంటుకో రాదువానికి యంటుపోగు ॥ గీ॥ యిన్ని చెప్ప నేల తన్నుదా నెరి
గిన । ఘనుని జేరకున్న కర్మమిట్లు । బోవు వ్యర్థముగను బాడిదేలో హూ
ము । మైనరేంద్ర చంద్రియసములకును ॥ చ॥ నదుకలనా క్రమంబులధ
నంబుల జాతుల వర్ణసీతుల౯ । యపశువుల దానధర్మముల నాథుల నంబు
లపేష భాషల । స్వజనల దిగంబరత్వముల చాటుటు సద్గురు రాజచంద్రు
చే । బడకనవిద్యయు౯ జడిని హారుసుము క్రీవ కృటి చేరు నె॥ వ॥ అది
యునుంగాక ॥ సీ॥ గుడ్డికుంటముల కొండగువాల కారడపుల కూరల నార
లనిరాహారములను । వండగ పర్వాల పాడినిపంటను వేర్పు నేరంబుల
నోర్పు జనుల । నిష్పంనీళ్లను చప్పిడుపిళ్లను తీరాళ్ల తిరుణాళ్ల తిప్పట
లను । వదుకుల పెండ్లి ౘల్లప నెన్నల వాసుల వ్రాతల చదువుల పాదముల
ను । విందుల వినుకూళ్ళ వితరణగుణముల పొందు పారతలనుపోవా ము
లను మోక్షము బ్బవయ్యము క్రీకాంతాయుణీ నాను జేరకున్న నరుల కథ
వ॥ సీ॥ అనఘయాదుతించినట్టిదృశ్యములకు । తల్లివంటిది తత్త్వదర్శ
మున । చిత్రపితిపలితంబు జీవుడైక నుపట్టి । కానని తేవట్టిమాన సుం

ద్వి॥గీ॥ రోతకూటిచున సురోసాన కేపెనగు। శ్రోవగానిముక్త తోప
వట్టి। పోవనీదుదీనిపోడిమియీమాయ। రంపెలాడిజూము రాము చం
ద్రా॥గీ॥ విషయలోలుపిగుచు విశ్వాసవినుతుడై। గురులనింత విను
మకుటిలుగుచు। చింతమునెరిగినట్టి శిష్యున కాత్మోపదేశమియ్యగా
ను తెలియనాథ ॥సీ॥ ఆలస్యనాస్తికాహంకారపంచక ద్వేష విద్యా
ఘోరదూషకులకు। పాషండసంస్కారపతిత కార్యకృతఘ్న కలహప్రి
యవిషయగర్వితులకు। స్తంభన మోహనోచ్చాటన మారణవశ్య
మాహాకవిద్యసాధులకును। నటులోభమోహాతిశయ కామ్యకరులకు
గోదకోర్వనియట్టి సామరులకు। వినయభయభక్తివిశ్వాసఘనత నే
క। గురులకు శుశ్రూష సేయని క్రూరులకును। స్వస్వరూపోపదేశంబుసా
ర్వభౌము। యిన్నివిధములకైన నియ్యంగరాదు॥వ॥ అనవసిద్ధసాధుజం
ప నైపుణ్యశతకయుండదధికారలక్షణం। బున గురుసేవలక్షణబుద్ధిగజై
స్యముటన్న కాయగా। మునివరాడిట్టిసకల సుముముక్షులమార్గము
మూరవరయ్యె। నిత్యముత సుఖస్వరూపమును నెనులవిందుగవాక్యము
తక్కృతికై॥ వ॥ ఇట్లని మురాజేంద్రా సాధన[illegible]తుష్టయసంపత్తిగల
యతండధికారి కానిలక్షణంబులు నిత్యానిత్యవస్తువివేకంబునుయి
హాముత్రార్థఫలభోగవిరాగంబును శమాదిషట్కసంపత్తియు ము
ముక్షుత్వంబులనంబడు తద్వివరంబాత్మనిత్యంబు జగంబులనిత్యం
బులని యెరుంగుట నిత్యానిత్యవస్తువివేకంబను సాధనంబు అందుల
ప్రత్యక్షంబగు సాధనతాభోగంబులు అనిత్యంబులు స్వర్గాదిలోక సు

ఖంబునట్లయనియిహపరసౌఖ్యంబులఁగోరకుండుట యిహాముత్రార్థ
భోగవిరక్తియను రెండవ సాధనంబంతఃకరణనిగ్రహంబు శమంబు బా
హ్యపంచేంద్రియంబుల నిగ్రహంబు దమనంబనంబడు కామాద్యరిష
డ్వర్గంబులణఁచుట శాంతియనుపించుకొనును శ్రుత్యాచారవిశ్వా
సంబుగలుగుట శ్రద్ధయనిపించుకొనును ఇట్లు శమాదిషట్క సాధ
న సంపత్తియను మూడవ సాధనంబు శీఘ్రంబె మోక్షంబెరుంగగో
రుట ముముక్షుత్వంబను నాలవ సాధనంబిట్లు సాధన చతుష్టయ సం
పత్తిగలయతండధికారి యనిపించుకొనునని మరియు నిట్లనియె ॥సీ॥
ఎవ్వడనే జగంబెట్టిది సంసారమెవ్వనికి కట్టుటయెందుగలిగి | చెం
దుసన్నాడనో నాగమేయో పువాడనో యేచందమేమంద మెదిత్రోవ|
యొకనాటికిని నేనుయున్నదున్నట్టుగా తన్నవారలలోన కలసిమెల
సి| పలమెత్తగలుగు నాదైవకటాక్షంబు లేకనినున్నదో మెవఁడు గలఁ
డో| యనుచు దేహాదితంత్రములన్ని విడిచి | వేదవేదాంత వేత్తలవిధ
వమెరిగి| నేమగడయ్యను గురుడంచు నెంచువాఁడు స్వస్వరూపోప
దేశార్హజనుఁడుభూప॥ అనియిట్లు వేదవ్యాసుండు ధర్మజుని కెఱిం
గించెనని విని సంతుష్టాంతరంగుడై శౌనకాదిమునులటు మీదటివృ
త్తాంతంబేమని చెప్పె నెఱింగింపుడనిన ॥క॥ సురసేవ్యధర్మచరితా |
సరసీరుహపత్ర నేత్ర సన్నుతగాత్రా| నరకాసురశంసాంతక | వ
రముని హృద్ధ్యానధరిత వసుదేవసుతా॥మాలిని॥నిరుపమనిరవద్యా
నిత్యసత్యాత్తవిద్యా| సరసనుతవిధాతానర్ఘసంగాతభూతా| సు

ర్మునిగణరమ్యా సుందరాకారగమ్యా । గురువిబుధకళాపా గోపి
కానందరూపా ||గద్య|| ఇది శ్రీరామచంద్రవరప్రసాదలబ్ధకవితావి
లాసశాండిల్యగోత్రపవిత్రకృష్ణయామాత్యపుత్రవినుతగుణధైర్య
మల్లనామాత్యప్రణీతంబైన శ్రీరామస్తవరాజంబను మహాప్రబంధం
బునందు వ్యాసుండు సర్వప్రపంచకారణంబు మనంబగుటం జేసి త
న్మనస్త్యాగంబు కారణాచార్యానుగ్రహంబునం జేయవలయునని
ధర్మజునకుం జెప్పుటయు ధర్మజుండు గురువేయా సంసారవిరక్తి
వందెల్ల మునియగుటయు వ్యాసభట్టారకుండు మాయావర్ణా
శ్రమాచారవిరక్తి రక్తుల సద్గురుం జేరవలయునని చెప్పుటయు నన్నది
ద్వితీయాశ్వాసము||

శ్రీరస్తు.

శ్రీరామస్తవరాజము - తృతీయాశ్వాసము.

శ్రీరమ్యదివ్యశోభన| కారుణ్యకటాక్షలబ్ధగంగాధరదే| వారాతి
విఖండనల| క్ష్మీరమణీప్రియవిహార శ్రీకృష్ణహారీ||వ|| దేవా సూతుండు
శౌనకాదిమహామునులకిట్లనియె నట్లు వ్యాసుండు ధర్మజుంగనుంగొని
యిట్లనియె క|| రాజేంద్రవిరక్తిమహా| రాజ్యానధికారి యింత రాజ్య
పేక్షకా|| రాజశివయోగసిద్ధికి | రాజిగదిరుగంగవలయు రమ్యము
గోదకా||సీ||అవనిశయాయుత్తమాధికాశా ముముక్షువు నేతి నేతి
వాక్యలక్షణీర| బుద్ధీంద్రియప్రాణభూజలాగ్నిపవనాకాశశబ్దస్ప
ర్శగంధరూప|| రసమాదిసంస్మృతిప్రభులవిశ్వ చెల్లజడము దృశ్యం

బున శ్వరమునగుటి| ఎండియేమియను గాను యెట్లుకోసినన్నిఁటిగలసిన
యెరుక నేగాను కాను| మరియు నైవ్యండనని యిలమరిగిమరిగి| కా
లెడింట్లోనివాఁడెట్లుబెలుదేరు| నట్టియా త్రియుం దెంపునునినుమడిం
ప| తన్నుదాగన్న గురు జేరడలచునప్పుడు|| సీ|| జడివాన బట్టిన చాద్వ
నవాదించువట్టిచపు ఫులపోరుగట్టిపెట్టి| యాదరపోషణకొరకొడిగట్టి
నట్టియాధయయాఖదముల నెల్లిపదటుగలిపి| నానావిధన్యాయినటన
లుతనచేతె గానియొంపొరులది గానిదెరిగి| యేలోక సుఖములు రైలు
పచారములో సులోగారమిక్కిలో తెరింగి | దేహవర్ణాశ్రమాచారదే
శకాల| రూపరేఖాభిమానము గ్రోసివిడిచి| సిన్న పెదతనంబులు పిం
డిగలపి| యార్యపరంపర చేయ మోహాగ్నుఁడధిప|| గీ|| పెద్దలనఁగ గొప్ప
పెనుకొండలంటనీ | వారుగారునట్టివారుగారు తిన్నదానె గన్నధ
న్యులెవ్వారొ న| వారె పెద్దలనగ వసుమతీశ|| మంత్రియుచ|| స|| ఏజాతి వా
రైన నేనీతి వారైన నేదొడవారైన నెవ్వరైన| రాజయోగసమాధి రా
జ్యళిష్టఁ దెవెలి చూపు చుంటే ఫ్ర వీడు చూపు | లో చూడ చూ
డంగ కాస్త్రమయము నైపందుచె న్నెలబయల్నిఁడివెలుగు| లోలీన
మైయంతలో తనుఫన దుర్చియుదురశ నెన్నరి గడిమెరుకముంచి| హాయి
కని నొచ్చిబిత్సుఖో పాయుఁడగుచు |యెవనిదో రాజ్యమైయున్నమె
రుకమంతు| డాత్మవిజ్ఞాన సద్గురుండార్యపూజ్యఁ |డాదిదేవుండునా
తండె యనఘచరిత|| సీ|| గురుమలపాసంబుగోరిసముంబితాసనంబు
న్నసుండి కాయు. ఋనిక్కు| యరగంటిమయను గెరవ్రాసి| మటీన పాత్రా

రమునగురుబూజనమొనర్చి । దృష్టిజపాజపధ్యాతృధ్యానమునఁ జిక్కకుండ విశక్తిమేల్కొలిపియందు। పవనచిత్తంబులు ప్రవహింపగా జగజ్జాలంబు వెలిగింపబయలుపడిన। పరమమైనట్టియపరోక్షపదవినొందు। వాఁడఖేచరిముద్రకేలూడినట్టి। రాజయోగమనస్కాననిష్ఠితార్థ। తుర్యధుర్యుండు కారణాచార్యవరుఁడు॥ క॥ యోగీంద్రమహిమ యిట్లని। వాగీంద్రునికైననల్లవాసవుకైనా। భోగీంద్రపతికైనా। యాగడిదియనంగవశమెయీశునకైనన్॥ సీ॥ ప్రణవనాదస్వరూపము దీర్ఘఘంటికారవమున బ్రహ్మరంధ్రమున మ్రోయ । బ్రహ్మరంధ్రధ్యానపరవశంబున ముక్తికాంతనైమర్గ్యనికళలదేల్చ । కళలంటియుపరతిగిగగబిందువుజారసమరసానందాబ్ధి చంద్రుఁడగుచు। చంద్రకాంతప్రకోటిశశికిరణంబులు జారకప్పురమందు చలువనొందు। సర్వశాంతిసహించినిశ్చంకుఁడగుచు। ధాత్రినవధూతవేషావతారుఁడైన। సద్గురుస్వామిసేవించుసజ్జనుండు। పరమభాగవతారాధ్యపాలుఁడధిప॥ గీ॥ కంటిదృష్టిచేతఁగనువిశ్వమెల్లను। దర్పణంబుగల్గ దన్నుఁగనను। ఆత్మతత్వమార్గమారీతిఁగనవలె। నార్యదర్పణంబునందు భూప॥ చ॥ గురుకరుణాకటాక్షమునకున్నదితుండగుభాగ్యశాలిశ్రీ । చరణసరోజరేణువులు సంకరవిష్ణువిధాతలాదిగా । శిరమున నావహించి నుతిసేయుచుబ్రోచుచు కాంచి వెంబడికే । దిరుగగవాని కెందులను దెల్పనసాధ్యములున్న వేన్నృపా॥ గీ॥ ఇట్టిగురునిజేరకెన్నిపోకలుబోవ। చిత్తశుద్ధిలేకచింతపోదు। మాయమాయలాడిమటుమాయమంత్రాల। దొలగిపోదునాత్మదెలియనీడు॥ సీ॥ కనునంటమేల్కొకగడ్డముత్పించినబూచిబూచని మాయబోసవెరచి। గురుసేవసేయకగొట్టఁడైతిరిగిన చీరలేదనిమాయనిగ్గుపడునె। తన్నుఁదాదెలియకతలక్రిందుగాబడ్డవిద్యావాదనిమా

యచోద్యపడునె । యానందమొందక నాలుబిడ్డలవీడ జోసకారని
మాయరోసిపోనె। యంతటా గాక దేహంబునాగ్రహింప। శూన్యగా
డః యీమాయ దైన్యపడునె । తెలిసినొందక మూరూర నలమటింప।
దేశ గీడః మాయ దాదిరుగ బడునె॥ క॥ ఎన్నివిధంబులనైనను।నున్నది
యున్నట్టికన్న మోగులసేవక । తన్నే తానెరుగక పో । దన్నా మా
యా ప్రపంచమరితయుదానై ॥ క॥ ఈరీతితన్నుదాగను। కారణగు
రుమూర్తి జేరిఘనపినయవిధే। యూరూధినిశుశ్రూషలు। నారయనలు
పంగివలయునపయెట్లన్నన్॥ గీ॥ పరమగురుజేరి ద్వాదశాబ్దములు తె
న్ని। నా శ్వయనసంగమును స్నానమనగనరియు । పరగసద్భవము
ననసబడినయట్టి। నాల్గువిధములశుశ్రూషనడుపవలయు॥ సీ॥ నాల్గు
శుశ్రూషలునదకలు పేర్వరశుభజంతవినవయ్యవిమలచరిత। యూర్ధ్వ
భుమిత పదార్థానుకూలము సేయునదియాత్మశుశ్రూషలనడుపవలయు
అపాదమస్తకాభ్యంజనాతిథ్యములనసంగిశుశ్రూషలనగనొప్పు। శ్రే
త్రిగృహారామసీమలనరయుటల్ స్థానమన్ శిశ్రూషలాడలాయె। తా
ీదైవంబుతల్లియుతండ్రికర్త। యుడుగడయుడుగురుడంచునెంచిభ
క్తిచేమసద్భావశుశ్రూషసిద్ధమిట్టు। తెరిగినడుపంగవలయునుగురు
నంబెం॥ క॥ ఇటువలెసేవలుసేసే । భటునకుబోధింపవలయుపరమ
గురుండా। కుటిలప్రపంచభావన। నటలన్నియుదెలియశాస్త్రసమ్మతి
ననఘా॥ సీ॥ ఎరిగియెరుంగనియిబ్బంది తెల్వికై యెమరెరుంగక యున్న
యెరుకబైటు । నిలుచున్నచాయనుపోలి కారోపింపబడుకల్పితుండ
హంభావమనను । జీవశక్తితో సదాశివుడనబడు కల్పితాజ్ఞానభావ
మాయాస్వరూపు। మఱియునాప్రకృతియావరణవిక్షేపమాత్రశక్తుల
వ్యామోహజాడజూడ । తనకిందభావమునిపించు కొనును మొదట।

యావరణశక్తిదేహంబుప్రకృతి|భావమునపరాశక్తితోపరమహేతు
డనగజెందెక్కు కల్పితుండవటినాథ॥క॥పరమేశునియవయవమై| భారి

——※ మాయావిచారఘట్టము. ※——

ఘోరవిక్షేపశక్తిమూఢహములకునున్|మరియాకారంబైదా| వెరిగే
మహత్తత్త్వమనగప్రకృతిరమణా॥గీ॥అందహంకారములమూటియందు
నధమ|మైనభూతయహంకృతియందువిశ్వ| కారణాఖ్యత మోగుణక
ల్మినాది|శక్తితోజ్ఞానవిక్రియభూర్జటియనంగ॥గీ॥మరిజగత్సూత్రమ దేహి
యైమధ్యమోహ| మనాదితైజసాహమునుపర్తనవిక్కృతిర|జోగుణంబు
నిచ్ఛాశక్తితోగణింప| నతడెహిరణ్యగర్భుడంచటంద్రుబుధులు॥
గీ॥ మోహవిక్కృతినుత్తమోహంకారైరికా|యహమువిశ్వదేహియరయ
సాత్త్వి|కంబుజ్ఞానశక్తిగలసవిరాట్పురు|షుండెవిష్ణుడనగసుస్థిరాత్మ॥
సీ॥ కల్పితపురుషుండుకడురుద్రతత్త్వంబువలనబీజభూతములకు బీజ|
మౌరజోగుణమునహిరణ్యగర్భుండుకర్మేంద్రియములకుకణగిసాత్త్వి
కుండావిరాట్పురుషుండునౌవిష్ణువుజ్ఞానేంద్రియములబీజంబురాజ|
సగుణసత్త్వైక్యతసరగనంతఃకరణములకుబీజంబుసమతినతడె|యట్టి
లోదేహేంద్రియసమష్టియందునుండి| జీవరూపంబులైప్రవేశించితాను
మరిక్రియాశక్తియుక్తుడైమరచితన్ను| బుద్ధికల్పనభ్రాంతిచేపురుషుం
డయ్యె॥ క॥నానాదేహోపాధుల| నానాత్వభ్రాంతినొందినాదీవను
చున్| నానాభిమానములచే| నానారూపంబులాయెనారాయణుడే॥
మ॥ కలలోజీవుడుబుద్ధికల్పనలచీకాకౌచుగన్పించుపో| కలచిద్రూ
పుండుదానెనిమ్మలనిరాకారుండునైయుండియున్|కలిమిన్ లేమిని
జెందుచున్ వివిధసంకల్పకృతిన్ బంధము| కులనానావిధజంతుజాల
ములునైతోచున్ జగత్కార్యమై॥ మ॥ కనకంబొక్కటనేకభూషణ

ముత్తై గాన్పించుమార్గంబునఁ । ధ్వనిదానాక్కృతివాద్యభేదములభే
దంబైనచందంబునఁ । మననాకారవిచిత్రదర్శనతబ్రహ్మభాసతేజం
బుతా । గనుపట్టుం సకలంబునాచునిజ మోక్షశ్రీవిహారోత్సవా॥
క॥ మరిబ్రహ్మమువ్యతిరిక్తము। పరికింపగ లేదునీదుభావములోనఁ।
బెదకెంచఁబోకుసర్వము । పరమాత్ముండనుచుఁజూడుపాండవము
ఖ్యా॥క॥ కౌంతేయాగ్రజధిప। శ్రాంతికిసర్వంబుఁజూడబ్రహ్మమయం
బై। సంతోషమిచ్చుమాధుని। కెంతయుసుఖమీదుదుఃఖమిష్టనభం
గిఁ॥క॥ స్త్రీలంచుపురుషులంచుం। జాలాభేదంబులెంచుజనునెవడైనా
బాలుండువాడెయాచం। డాలాంతముబ్రహ్మమంతటనుసరిభూపా॥
క॥ బాలవయోవృద్ధస్త్రీ। జాలంబులనెవ్వఁడైనసద్గురుకృపచే। వాలా
యముతమ్మెరుగక। నాలోకింపంగదలచునతడుత్తముఁడౌ॥క॥ తనుమా
త్రమెరుగుకొరకై। తనపాత్రాపాత్రమెవఁడుదలపోయునొకో। తనప
ట్లనెవఁడుపాత్రుఁడౌ। తనుడారక్షించుకన్నధర్మముగలదే॥ క॥ నిండు
కపరమాత్ముండిటు। లుండంగానెరుగలేక యోగులమనుచుఁ। యుం
డలవానలమంచుల। నుండగమోక్షంబెతనకునుర్వీరమణా॥ సీ॥ మౌను
లై కొందరు మాటలాడనివారు కొందరుమంత్రము ల్గొణుగువారు।
కొందరుతీర్థయాత్రాంచోభులగువారు కొందరాకలముచేగుందువారు
కొందరేప్రొద్దుభోకులకేడ్చువారును చలికివానకుకొందరళుకువారు।
తపసులై కొందరుతలక్రిందులగువారు ముక్కులుకొందరుమూయువా
రు। నిన్నితెరగులకొందరునెన్నిపాట్లు । బద్ధసంసారమేగానిబ్రహ్మబో
ధ। మార్గమదిగాదుసర్వంబునరచితన్ను। సద్గుతత్వంబుగాగన్నజా
ణయోగి॥ క॥ నానావిధదృశ్యంబులు। నానాయ్యునిసేతివాక్యనటనలచే
తఁ। నానిదాలంగగ్రోచిన। తానుండానానుతెనితానేనిలుచుఁ॥

గీ॥ వాసనాక్షయమానసవశము లేక। తత్త్వబోధంబు తెలియంగ తలపు
లేదు। అందువాసనాత్రయములనడచి ప్రచ్చి। పొందవలెచి తజ్జయము
నబోధరూపు॥ వ॥ అందువాసనాత్రయమనోనాశక్షయంబెట్లంజేసి॥
క॥ లౌకికమెరిగినడవని। పోకలుగాగాదటంచు బుధసభలందుక్।
లోకానుసారిగాజను। నాకుమతియె లోకవాసనాఖ్యుడు దెలియక్॥
గీ॥ చదివిచదివివాటిపదములయర్థంబు। వెదకివెదకికమఱవివశుడగుచు
జెట్టిజెట్టినష్టపెతనొందుజేజూడ। శాస్త్రవాసనంద్రుసర్వవిదులు॥
గీ॥ కాయపోషణంబుగంగానదీస్నాన। మాదిగాగగల్గుఖిలశౌచ।
మునులు దేహవాసనలుమూఢుడగువాడు। తగిలినడుచుచుండు ధర్మ
చరిత॥ చ॥ కావునవాసనాత్రయముకష్టముకమఱముసింగలోపల।
న్మోక్షుడుచెందులోలదము చెప్పగరోతలుయెంతమాత్రమే। హాకతి
యెంచగానరకపాసచమీపటపీనజన్మమి। ట్లివిపరీతముల్విడువనెవ్వ
డెరుంగునతండెధీరుడో॥ ఉ॥ లోకములోడిచేలసభలో చదువృజ్ఞను
వంగగోరునా। పోకలుపోవనేలమలమూత్రపుకొంపనుదానునాత్మ
గా। జేకొనిసల్పుతీర్థములుశీలము లేలనటంచువాసనల్। గయికొనకుం
డువారలధికారులుమోక్షమునొందుగాన్నృపా॥ క॥ మనసేసర్వజగం
బులు। మననవ్యతిరిక్తమైనమాయలుగలదే। మనసేసజ్జనసంగతిగనగా
మానసజయంబుగల్గున్నృపాలా॥ అంత॥ గీ॥ తన్నెరుగగోరుతలపును
బుట్టును। దృశ్యమాగఱమెల్ల తెలియబడును। నప్పుడాత్మతత్త్వమతిశ
యంబుగగల్గు। పాండవాబ్ధిచంద్రపార్థివేంద్ర॥ సీ॥ రాజేంద్రవిను
మనఃప్రాణంబులాత్మగాదిన్నిటెనెరిగెడియెరుకయాత్మ। తాపత్ర
యంబులుతలపులునాత్మగాదిన్నిటెనెరిగెడియెరుకయాత్మ। పుత్రమిత్ర
కళత్రభూమ్యాదులాత్మగాదిన్నిటెనెరిగెడియెరుకయాత్మ। యష్టాంగ

యోగాదినష్ఠలునాత్మ గాదిన్నిటినెరిగెడిమెరుకయాత్మ।యట్టియాత్మ నీవుయఖిలంబులు నునీవు। నీవునేనటన్న భావమీవు। గానవేరులేమ కైవల్యపదమార్గ।మేనటంచుదలచునెరుకవీవు॥ క॥ వినుమిత్థమున జెప్పిన।మునివరునకుధర్మజుండుమోదముతోడన్। వినయభయభక్తి పరుడై। వినుపింపుండింక నేమివినగావలెనో॥ గీ॥ అనుచుధర్మజుండు నాపరాశరసూను। తోడబలుకునప్పుడుతొలుతదేహ। తత్వమార్గమెల్లతగి జెప్పకొరకునై।వినుమటంచుబల్కె వేడ్కతోడ॥ క॥ జీవేశ్వర

—※ జీవేశ్వరతనుచతుష్టయఘట్టము. ※—

తనువులునా। ల్గావిధమెరుగంగనీకునఖిలముదెలియన్। భావింపబ్రహ్మబోధము।నీవైయుండంగవచ్చునిర్మలచరితా॥వ॥ మరియుజీవేశ్వరతనుచతుష్టయలక్షణంబెట్లంటేని॥సీ॥త్వద్దృష్టి కర్ణజిహ్వాఘ్రాణములునైనుశబ్దాదులైదువచనములైదు। పాదపాయూపస్థపాణివాక్కులునైదుజాగ్రాదిబంధులజాడలైదు। క్ష్మాజలాగ్నిపవనాకాశమహాభూతపంచీకృతకదంబపంచవింశ। తిప్రకారస్థూలదేహమిందుకవస్థ జాగ్రత్తునేత్రముల్ స్థానమరయ। యుకభోగంబుమరిక్రియాశక్తి రాజ।సగుణములువిశ్వుడభిమానితగనకార।మరయమాత్రకయాత్మ జీవాత్మయతడె। వ్యావహారికజీవుండుభూవరేణ్య॥ క॥ స్థూలంబీపది సంజ్ఞల।జాలముతద్వాసనావశతసూక్ష్మాంగం। బీలోనెనిమిదిపురముల।చేలలితంబగుక్రియోక్తిజెప్పెదవినుమీ॥గీ॥ జ్ఞానకర్మేంద్రియంబులుమానసాది।కరణములునాల్గుతమమునుకర్మకామ।ములునుభూతంబులునుప్రాణములునుగూడి। యష్టపురములలింపుగాంగమగుస్వపాల॥ సీ॥ కలలవస్థలునున్కికంఠమిచ్ఛాశక్తితైజసుండభిమానితనర సాక్షి। కంబుకామముమాత్రుకయును స్వేచ్ఛాభోగముందులవ్యాప

దేవ యినయాత్మ। యంతరాత్మవునతండలప్రాతిభాసికయాత్మ యీప
